# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 16-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:184 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మిరాయ్' మూవీలోని హైలైట్స్ ఇవే!

భారత్ పాక్ ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను పాకిస్థాన్ మరింత పెంచుతోందని ఆర్మీ ప్రతినిధి కల్నల్ సోఫియా ఖురేషీ మీడియాకు వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై శనివారం ఉదయం ఆర్మీ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. పాకిస్థాన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడుతూ వాస్తవాలను మీడియా ముందు పెట్టింది.







## దేశ ప్రగతిలో ఇంజనీర్ల పాత్ర
# అపూర్వం

- ఇంజనీర్ల సృజనాత్మక ఆవిష్కరణలే జాతికి మార్గదర్శనం
- ఇంజినీరుగా, దార్శనికుడిగా, విద్యాప్రదాతగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య
- అత్యుత్తమ ఇంజనీరింగ్ సాంకేతికతతో వివిధ రంగాలలో ఆయన చేసిన కృషి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి ఆదర్శం
- ఎన్నో గొప్ప నిర్మాణాలు చేపట్టడంలో ప్రత్యేక చొరవ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్15,(నిజం చెప్తాం)

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి రోజున జరుపుకునే జాతీయ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంజనీర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రగతిలో ఇంజనీర్ల పాత్ర అపూర్వమని, వారి సృజనాత్మక ఆవిష్కరణలే జాతికి మార్గదర్శనం చేస్తున్నారని గుర్తుచేసుకున్నారు. ఇంజినీరుగా, దార్శనికుడిగా, విద్యాప్రదాతగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు ప్రత్యేకతను చాటారని కొనియాడారుఅత్యుత్తమ ఇంజనీరింగ్ సాంకేతికతతో వివిధ రంగాలలో ఆయన చేసిన కృషి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి ఆదర్శంగా నిలిచాయని సీఎం తెలిపారు.

## విభేదాలను సామరస్యంగా
# పరిష్కరించుకోవాలి

- ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం.. బజారున పడొద్దు
- జూబ్లీహిల్స్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం
- హైదరాబాద్ అనాథ అయిపోయిందంటూ ఆవేదన
- వర్షాలకు ముగ్గురు చనిపోయినా మంత్రులు పట్టించుకోలేదని విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




హైదరాబాద్,సెప్టెంబర్15,(నిజం చెప్తాం)

"ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం. వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ, బజారున పడి కొట్లాడుకోవద్దు. కలిసికట్టుగా పనిచేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారిందని, నగరాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని తీవ్రంగా ధ్వజమెత్తారు.వర్షాలకు నగరంలో ముగ్గురు యువకులు కొట్టుకుపోయి మరణిస్తే వారిని పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ముగ్గురు మంత్రులను నియమించిన ప్రభుత్వం, వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. తాము 36 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, నేరాల రేటు 41 శాతం పెరిగిందని ఆరోపించారు. చందానగర్‌లో పట్టపగలే ఒక నగల దుకాణంలో దోపిడీ జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని చెప్పి దాన్ని మూసివేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటనతో 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు.




## రైలు ప్రయాణికులకు
# అలర్ట్..

- అక్టోబర్ 1 నుంచి రైల్వే టికెట్ బుకింగ్‌లో కొత్త నిబంధన అమలు
- జనరల్ రిజర్వేషన్ టికెట్లకు ఆధార్ వెరిఫికేషన్ తప్పనిసరి
- బుకింగ్ ఓపెన్ అయిన మొదటి 15 నిమిషాల పాటు ఈ రూల్ వర్తింపు
- మోసపూరిత బుకింగ్‌లకు అడ్డుకట్ట వేసేందుకే ఈ నిర్ణయం

న్యూఢిల్లీ,సెప్టెంబర్15,(నిజం చెప్తాం)

దేశవ్యాప్తంగా రైలు ప్రయాణికులకు ఇది ఒక ముఖ్యమైన అప్‌డేట్. రైల్వే టికెట్ల బుకింగ్ వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు, మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. 2025 అక్టోబర్ 1 నుంచి జనరల్ రిజర్వేషన్ టికెట్ల బుకింగ్‌కు కూడా ఆధార్‌ను తప్పనిసరి చేయనుంది. అయితే, ఈ నిబంధన బుకింగ్ ప్రక్రియ మొత్తానికి కాకుండా, టికెట్లు అందుబాటులోకి వచ్చిన మొదటి 15 నిమిషాల వరకు మాత్రమే వర్తిస్తుంది.



## భారీ టారిఫ్‌ల వేళ ఢిల్లీకి
# అమెరికా ప్రతినిధి

- భారత్, అమెరికా మధ్య మంగళవారం నుంచి వాణిజ్య చర్చలు
- చర్చల కోసం ఢిల్లీకి చేరుకోనున్న అమెరికా ప్రతినిధి బ్రెండన్ లించ్
- భారీ టారిఫ్‌ల నేపథ్యంలో జరగనున్న కీలక భేటీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్15,(నిజం చెప్తాం)

ఒకవైపు భారీ టారిఫ్‌లతో అమెరికా ఒత్తిడి పెంచుతుండగా, మరోవైపు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు కీలక చర్చలు జరగనున్నాయి. భారత్, అమెరికాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై తదుపరి దశ చర్చల కోసం అమెరికా ముఖ్య ప్రతినిధి సోమవారం రాత్రి భారత్‌కు చేరుకోనున్నారు. చర్చలు మంగళవారం ప్రారంభం కానున్నాయి.



## 'కమీషన్ల సర్కారు' వల్లే
# బకాయిలు పెండింగ్

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు 20% కమీషన్లా?: రేవంత్ సర్కార్‌పై కవిత తీవ్ర ఆరోపణలు
- ఫీజు బకాయిల విడుదలకు 20% కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని కవిత ఆరోపణ
- కాలేజీలు మూతపడితే ఆడపిల్లల చదువులు ఆగిపోతాయని ఆందోళన

హైదరాబాద్,సెప్టెంబర్15,(నిజం చెప్తాం)

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు ప్రభుత్వం 20 శాతం కమీషన్లు డిమాండ్ చేస్తోందంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కమీషన్ల కోసమే కాంగ్రెస్ సర్కారు ఉద్దేశపూర్వకంగా బకాయిలను నిలిపివేసిందని, ఈ వైఖరి రాష్ట్రంలోని ఆడపిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు.




## ఐటీ రిటర్న్ ల గడువుపై
# కేంద్రం స్పష్టీకరణ

**ఐటీఆర్ రిటర్న్ గడువు పొడిగింపు లేదన్న ఆదాయపు పన్ను శాఖ**

న్యూఢిల్లీ,సెప్టెంబర్15,(నిజం చెప్తాం)

గత ఆర్థిక సంవత్సరానికి (2024-25) సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నులు (ఐటీఆర్) దాఖలు చేసేందుకు గడువు ఈ రోజు (సెప్టెంబర్ 15)తో ముగియనుందని ఆదాయపు పన్ను శాఖ స్పష్టం చేసింది. గడువు పొడిగించారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని పేర్కొంది.

## వక్ఫ్ సవరణ చట్టంపై
# సుప్రీం కీలక తీర్పు

- చట్టంలోని కీలక ప్రొవిజన్ ను నిలిపివేస్తూ ఆదేశాలు
- మొత్తంగా చట్టంపై స్టే ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు




న్యూఢిల్లీ,సెప్టెంబర్15,(నిజం చెప్తాం)

వక్ఫ్ (సవరణ) చట్టం-2025 పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ రోజు కీలక తీర్పు వెలువరించింది. ఈ చట్టంలోని ముఖ్యమైన ప్రొవిజన్ ను నిలిపివేసింది. అయితే, మొత్తంగా చట్టంపై స్టే విధించాలంటూ పిటిషన్ దారులు చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది. వక్ఫ్ చట్టానికి చేసిన సవరణలో భాగంగా 'కనీసం ఐదేళ్లు ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుంది

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు
# చిరస్మరణీయం

- ఇంజినీర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జగన్
- మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను కొనియాడిన జగన్



అమరావతి,సెప్టెంబర్15,(నిజం చెప్తాం)

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇంజినీర్లకు 'ఇంజినీర్స్ డే' శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు.భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలను జగన్ స్మరించుకున్నారు. "దేశం గర్వించదగ్గ ఇంజినీరింగ్ నిపుణులు, ఎన్నో తాగు, సాగునీటి ప్రాజెక్టుల రూపశిల్పి భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. విశ్వేశ్వరయ్య గారి జయంతి సందర్భంగా ఇంజనీర్లందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు" అని తన పోస్టులో పేర్కొన్నారు.

# హజారీబాగ్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

- హజారీబాగ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టుల మృతి
- మృతుల్లో కోటి రూపాయల రివార్డున్న కీలక నేత సహదేవ్ సోరెన్
- రూ.25 లక్షలు, రూ.10 లక్షల రివార్డులున్న మరో ఇద్దరు కూడా హతం
- కోబ్రా, పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో స్వాధీనమైన మూడు ఏకే-47 రైఫిళ్లు

సెప్టెంబర్15,(నిజం చెప్తాం)

ఝార?ండ్‌లో మావోయిస్టులకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ముగ్గురు కీలక మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో కోటి రూపాయల రివార్డు ఉన్న అగ్ర నేత సహదేవ్ సోరెన్ అలియాస్ ప్రవేశ్ కూడా ఉండటం గమనార్హం. ఈ ఘటనతో మావోయిస్టు ఉద్యమం తీవ్రంగా దెబ్బతిన్నట్లయింది.హజారీబాగ్ జిల్లాలోని గిర్హోర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పానితిరి అటవీ ప్రాంతంలో సోమవారం ఉదయం



6 గంటల సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. సహదేవ్ సోరెన్ నేతృత్వంలోని బృందం కదలికలపై పక్కా సమాచారం అందుకున్న కోబ్రా కమాండోలు, గిరిడి, హజారీబాగ్ జిల్లాల పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి.

# శ్రీ కనకదుర్గ మాత కమిటీ కొత్త కమిటీ ఎన్నిక

ఆలేరు, సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక మెయిన్ రోడ్ శ్రీ కనకదుర్గ మాత కమిటీ ఎన్నికలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించబడ్డాయి.సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా కొత్త కమిటీ పదవులు నిర్ణయమయ్యాయి.అధ్యక్షునిగా బొంకూరి మల్లన్న,కోశాధికారిగా మడిపల్లి రమేష్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన కమిటీ సభ్యులు కొత్త అధ్యక్షుడు మరియు కోశాధికారి కమిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని,ప్రత్యేకంగా రాబోయే నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటారని నమ్మకం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సుధాకర్,నర్సింలు,సాయిలు,రవి,వెంకన్న,రాజు తదితరులు పాల్గొని కొత్తగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులను అభినందించారు.



# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్వంతి**

సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 15,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు.నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మోగుదాల యాదగిరి గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ



చైర్మన్ గడ్డం మురలీధర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం,నాయకులు జక్కిడి యాదిరెడ్డి,రాసాల వెంకటేష్, రాచకొండ గిరి,చిలువేరు వెంకులు పాల్గొన్నారు.

# జిల్లా కబడ్డీ ఎంపికల్లో మెరిసిన జే.ఎం.జే విద్యార్థులు - కెప్టెన్‌గా కే. రిషిక

ఆలేరు,సెప్టెంబర్ 14 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో ఆదివారం జరిగిన 35వ సబ్ జూనియర్ బాల,బాలికల జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు విశేషంగా సాగాయి.ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్నారు.స్థానిక జే.ఎం.జే పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం.సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు నిజాంబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఆలేరును ప్రాతినిధ్యం వహించనున్నారు.ముఖ్యంగా జే.ఎం.జే విద్యార్థిని కే.రిషికను జిల్లా జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేయడం పాఠశాలకి గౌరవంగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయ భార్గవి మాట్లాడుతూ మా విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణం అని,క్రీడలలో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.శారీరక విద్య ఉపాధ్యాయులు సుహాసిని,సందీప్ విద్యార్థులను సత్కరించి అభినందించారు.జిల్లా జట్టులో చోటు దక్కిన విద్యార్థులలో ఏం.రిషిక



(జిల్లా జట్టు కెప్టెన్),ఎం.డి. ట్రైసిన్,వై. శశాంక్,ఎం.డి. రేమాన్,వై. ధనుష్ లు ఉన్నారు.ఈ విజయంతో పాఠశాలలో ఆనందం లకొంది.ఉపాధ్యాయులు,సహవిద్యార్థులు,తల్లిదండ్రులు వారిని అభినందించారు.స్థానిక క్రీడా వర్గాలు కూడా విద్యార్థుల విజయాన్ని ప్రశంసించాయి.

# తెలంగాణ భవన్ లో కేటీఆర్ కు లడ్డు బహుకరించిన చౌటుప్పల్ బిఆర్ఎస్వి నాయకులు

చౌటుప్పల్,సెప్టెంబర్15(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్వి నాయకులు తెలంగాణ భవన్ లో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి,శాలువతో ఘనంగా సత్కరించారు.బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ చౌటుప్పల్ లో గణేష్ పండుగ సందర్భంగా మున్సిపాలిటీ బీఆర్ఎస్వి నాయకులు ఊదరి రాకేష్,ఎండీ అమీర్ ఇరువురు 36 వేల రూపాయలకు లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు. వేలంపాటలో దక్కించుకున్న లడ్డును సోమవారం తెలంగాణ భవన్ లో విద్యార్థి విభాగం నాయకులు కేటీఆర్ కు అందజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ గసంతోషం వ్యక్తం చేస్తూ తప్పకుండా వచ్చేది మన ప్రభుత్వమేనని,అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా మహిళలు,నిరుద్యోగులు, ఉ



ద్యోగులు,విద్యార్థులు,రైతులు, పెన్షన్ దారులు,అంగన్వాడి,ఆర్టీసీ చెప్పుకుంటూ పోతే ప్రతి వర్గాల వారిని మోసం చేసి అమలు కాని హామీలిచ్చి,వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ ఎండగట్టాలని తెలిపారు.

# ఘనంగా మహిళా కాంగ్రెస్ 41 వ వ్యవస్థాపక దినోత్సవం







**- మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి - నీలం పద్మ**

ఆలేరు సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం)అఖిల భారత మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జాతీయ అధ్యక్షురాలు అల్కలాంబ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకుయాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఆధ్వర్యంలో ఆలేరు ఏరియా హాస్పిటల్ లో పండ్లు,బ్రెడ్,ఉలన్ దుప్పట్లు,డాక్టర్లను,ఏఎన్ఎమ్లను,ఆశ వర్కర్లను,సీనియర్ మహిళలను శాలువా కప్పి సన్మానించి కేక్ కటింగ్ చేసి మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నీలం పద్మ మాట్లాడుతూ గతంలో మహిళల కోసం రజియా సుల్తానా,రుద్రమదేవి, సరోజిని నాయుడు,ఇంద్ర గాంధీ,ఎంతోమంది వీర మహిళలు మహిళల అభివృద్ధి కోసం పోరాడారని గుర్తు చేశారు.దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి మహిళా శక్తిని చాటారని పద్మ అన్నారు.నేటి మహిళలు నారి శక్తిని స్ఫూర్తిగా తీసుకొని మహిళా శక్తి చాటాలని అన్నారు.మహిళలు శక్తివంతంగా.పనిచేయాలని1984 సెప్టెంబర్ 15 రోజున బెంగళూరులో జాతీయ మహాసభ జరిగింది.ఈ సభను స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గమీ ప్రారంభించారు.అప్పటినుండి సెప్టెంబర్ 15న మహిళా కాంగ్రెస్ ఒక ఫ్రంట్ అల్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి దేశవ్యాప్తంగా రాష్ట్ర. జిల్లా,మండల,పట్టణ స్థాయిలలో విస్తరించింది.మహిళా కాంగ్రెస్ ఫౌండేషన్ డే గా ప్రతి సంవత్సరం జరుపుకుంటామని తెలియజేశారు.తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి,తెలంగాణ గర్వం,మహిళా సాధికారత రాష్ట్ర భవిష్య త్తుగా ప్రతి ఒక్క అక్క,ప్రతి చెల్లి,ప్రతి తల్లి జీవితాలలో వెలుగులు నింపుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం.మహిళా పారిశ్రామికవేత్తలుగా వ్యాపారంలో రాణించి తమ ప్రతిభతో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తులో భాగస్వాములు కావాలని మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ భాగస్వామ్యంతో మహిళా శక్తి పెట్రోల్ బంకులు. ఆర్టీసీ డ్రైవర్లుగా,ఓనర్లుగా మహిళా క్యాంటీన్లు.మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే దిశగా మహిళ కాంగ్రెస్ ముందుండాలని నీలం పద్మ గారు సూచించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రెటరీ పావని,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కవిత,వనజ రెడ్డి,యాట జయ,పరంజ్యోతి,మండల అధ్యక్షులు గాదపాక దీప,పాము అనిత,లత,రేణుక,భానుమతి,పి.జ్యోతి,సరోజనమ్మ,మంజుల మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పివైఎల్ డిమాండ్

ఆలేరు, సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం) ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం ఆలేరు పట్టణ న్యూడెమోక్రసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మారుజొడు సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్నాయని,ముఖ్యంగా గ్రామాలు,దళితవాడల ప్రజలు డెంగ్యూ, మలేరియా,విషజ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేవని,ఖాళీగా ఉన్న డాక్టర్లు,నర్సులు,సిబ్బంది పోస్టులు భర్తీ చేయకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గుండె,బ్రెయిన్,లివర్,కిడ్నీ,లంగ్స్ వంటి ప్రధాన వ్యాధులకు చికిత్స అందించాల్సిన అవసరముందని,స్కానింగ్ సెంటర్లు,డయాగ్నస్టిక్ సెంటర్లు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని,వీటిని నియంత్రించాలని డిమాండ్ చేశారు.అలాగే పాము కాటు,కుక్క కాటు వంటి అత్యవసర సందర్భాల్లో వెంటనే వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే ఆలేరు పట్టణంలో 100 పడకల ఆసుపత్రి





ఏర్పాటు చేయాలని,రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,జిల్లా వైద్యశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీ చేయాలని బేజాడి కుమార్ డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 25 మరియు 26 తేదీల్లో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరగబోయే పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను యువత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్ధులు,చెకిలం వెంకటేష్,జిల్లా సహాయ కార్యదర్శి వడ్లకొండ నాగరాజు,చిరబోయిన బాలకృష్ణ,జిల్లా నాయకులు కుండే బీరయ్య,దడిగే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు లో కెనాల్ పనులను పునఃప్రారంభం

**- రైతుల కళ్లలో ఆనందం.**

**- ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

ఆలేరు,సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కందిగడ్డ తండా గ్రామంలో ఎన్నో ఏళ్లుగా భూ సమస్యల కారణంగా నిలిచిపోయిన కెనాల్ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మళ్లీ ప్రారంభించారు.భూ వివాదానికి పరిష్కారం చూపించి,రైతుల ఆశల్ని నెరవేర్చే దిశగా ఈ పనులు పునఃప్రారంభమయ్యాయి.ఎమ్మెల్యే అయిలయ్య మాట్లాడుతూ రైతుల కలల ప్రాజెక్టుగా ఉన్న ఈ కెనాల్ పనులు పూర్తి అయితే సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.ఒక్క గ్రామం కాదు,మొత్తం మండలానికి ఈ కెనాల్ వరప్రసాదం అవుతుంది అని అన్నారు.ఈ పనులు పూర్తయితే అశ్వరావుపేట రిజర్వాయర్ నుండి వచ్చే నీరు మందనపల్లి,సాయి గూడెం,కందిగడ్డ తండా,టంగుటూరు,శారాజిపేట,కొల్లూరు గ్రామాల చెరువులను నింపుతుంది.అనంతరం ఈ నీరు బిక్కేరు వాగులోని సాయి గూడెం చెక్ డాం వద్ద కలుస్తుంది.దీని ఫలితంగా దాదాపు వేల హెక్టార్ల భూములకు సాగునీరు అందనుంది.ఇప్పటికే అశ్వరావుపేట,నవాబ్ పేట రిజర్వాయర్ల నుండి వచ్చే సాగునీటి



కాలువలు ఆలేరు నియోజకవర్గంలో మళ్లీ ప్రారంభమయ్యాయని,వాటి ద్వారా కూడా రైతులకు ప్రయోజనం కలుగుతోందని ఎమ్మెల్యే వివరించారు.మందనపల్లి చెరువు నిండితే పరిసర గ్రామాల పంట పొలాలు సస్యశ్యామలంగా మారతాయని,ఇది స్థానిక రైతుల ఆర్థికాభివృద్ధికి బలమని ఆయన అన్నారు.రైతుల తరతరాలుగా ఉన్న సాగునీటి కల నెరవేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అయిలయ్య హామీ ఇచ్చారు.కెనాల్ పనులు తిరిగి మొదలవ్వడంతో స్థానిక రైతుల్లో ఆనందం నెలకొంది.పంటలకు నీరు లభిస్తుందన్న విశ్వాసంతో ఉత్సాహం వ్యక్తం చేశారు.

# రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే






**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి**

చౌటుప్పల్,సెప్టెంబర్15(నిజం చెపుతాం): తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నవాబును రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సోమవారం చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుల వల్లే దున్నే వాడికి భూమి దక్కడంతో పాటు వెట్టిచాకిరి విముక్తి కలిగిందని,వేలాది గ్రామాలు నిజాం కబంధ హస్తాల నుండి విముక్తి చెందాయన్నారు.సాయుధ పోరాటంలో 4500 కమ్యూనిస్టులు అమరులయ్యారని వారి చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు కమ్యూనిస్టులంతా కృషి చేయాలని,తెలంగాణ సాయుధ పోరాట యోధులు చూపించిన ధైర్యం నిబద్ధత త్యాగనిరతి ప్రజలందరికీ ఎప్పటికీ స్ఫూర్తినిస్తుందని,రాచరికనికి వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని నేడు మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు కుట్రలు జరుగుతున్నాయని దీనిని మేధావులంతా తిప్పికొట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి,ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్,ఉడుత రామలింగం,ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరు వెంకటేష్,టంగుటూరు రాములు,బద్దుల సుధాకర్,దాసరి అంజయ్య,నీళ్ల బిక్షపతి,కుంటి పాపయ్య,సింగపంగ బుచ్చయ్య,పాపగల శంకరయ్య,బెదరకోట యాదయ్య,కేతరాజు శేఖర్ , యాదగిరి,రమేష్ , శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి చిన్నారి తన్విక కు స్వర్ణ బాలాజీ అవార్డు

భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్15: (నిజం చెపుతాం)భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఒక్కటోవ వాడ్డు ముక్తాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి మునుకుంట్ల తన్విక తండ్రి మునుకుంట్ల పాండు ప్రతిభకు గుర్తింపు లభించింది. స్వర్ణగిరి కళ్యాణ మండపంలో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో తన్విక స్వర్ణ తన్విక స్వర్ణ బాలాజీ అవార్డు అందుకుంది. ఈ అవార్డును సిరి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ వీరేష్ ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి రిథమ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు నరమళ్ళ శివప్రసాద్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేయుట గురించి తహసిల్దార్ కు వినతి



అడవిదేవులపల్లి:సెప్టెంబర్ 15(నిజం న్యూస్) అడవిదేవులపల్లి మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో ప్రభుత్వ భూములైన సర్వేనెంబర్ 193 మరియు 237 లో చాలామంది రైతులు సాగు చేసుకుంటూ కబ్జాలో ఉన్నారని అట్టి భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని తహసిల్దార్ రాగ్యానాయక్ కు సోమవారం నాడు వినతిపత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో నక్క వెంకటేశ్వర్లు,కూరాకుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# సెప్టెంబర్ 19 న, టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహణ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం సెప్టెంబర్ 15, (నిజం న్యూస్)జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 19న సోమవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో.. తెలిపారు.టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడల్ అనలిస్ట్ పోస్ట్



లు ఖాళీలు ఉన్నాయని,ఈ పోస్టులకు 2022 నుంచి 2025 వరకు, సంవత్సరాలలో డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 19 రోజున, సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే,జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

మునుగోడు సెప్టెంబర్ 15 (నిజం న్యూస్): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను ఈనెల 17న నల్లగొండలో గడియారం సెంటర్లో నిర్వహించే సభకు సిపిఎం మాజీ పొలిటి బ్యూరో సభ్యులు బృంద కారత్ హాజరవుతున్నందున వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు . సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన సాయుధ రైతంగ పోరాటంలో ఎంతోమంది సాయుధ పోరాట యోధులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశారని అన్నారు. సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే విధంగా బిజెపి ప్రభుత్వం ముస్లింలకు, హిందువులకు జరిగిన పోరాటంగా చిత్రీకరించడం సిగ్గుచేటని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దేశంలో కులం పేరుతో మతం పేరుతో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని మండిపడ్డారు. కార్మికులు కొట్లాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధంగా 4 కొత్త లేబర్ చట్టాలను తీసుకురావడం దారణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో



ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించాలని సూచించారు. అధికార పార్టీ నాయకుల కనుస్థానాలలో సంక్షేమ పథకాలు అందిస్తే అధికార పార్టీకి చెందుతాయి తప్ప అర్హులైన లబ్ధిదారులకు అందవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ ,యాస రాణి శ్రీను , వేముల లింగస్వామి , వడ్లమూడి హనుమయ్య, కట్ట లింగస్వామి, కొంక రాజయ్య, బొడ్డుపల్లి నరేష్, యాస రాణి వంశీ , యాట శ్రీకాంత్ తదితరులు ఉన్నారు...

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

జడ్చర్ల సెప్టెంబర్ 15, (నిజం చెపుతాం) గంగాపూర్ గ్రామంలోని హెల్పింగ్ హార్ట్స్ ఫర్ గంగాపూర్ సంస్థ ఆధ్వర్యంలో 175 మంది సభ్యుల సైన్యం తరపున. గంగాపురంలో జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ అనంతప్ప. జిల్లా ఉన్నత పాఠశాలలో ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్ పరీక్షకు సన్నద్ధం అవుతున్న 30 మంది 8వ తరగతి విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ స్కాలర్షిప్ పరీక్షలో ఎంపిక అయిన విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్స్ ఫర్ గంగాపూర్ తరపున సన్మానం మరియు జ్ఞాపిక ను అందిస్తాం అని ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు.గ్రామ గంగాపురం జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్




అనంతప్ప. ఉపాధ్యాయులు, మరియు యువజన సంఘాలు, హెల్పింగ్ హార్ట్స్ ఫర్ గంగాపూర్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు..

# వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా..

జడ్చర్ల సెప్టెంబర్ 15, (నిజం చెపుతాం) సోమవారం నవాబుపేట మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ వృద్ధుల వితంతుల ఒంటరి మహిళలకు 4000 రూపాయల పెన్షన్ అమలు చేయాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్వో ఆఫీసు ముందు ధర్నా చేయడం జరిగింది జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఇన్చార్జి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000 రూపాయలు పెంచుతామని అదేవిధంగా వృద్ధుల వితంతులకు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు 4000 రూపాయలు పెంచుతానని హామీ ఇవ్వడం జరిగింది ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్న వికలాంగుల సమస్యలను పరిష్కరించకుండా వికలాంగులపై ఏమాత్రం ప్రేమ లేదని అర్థమవుతుంది అదేవిధంగా ఇప్పటికైనా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పింఛన్లు వెంటనే అమలు



చేయాలని ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాష్ట్ర చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాదాసు శాంతయ్య మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించడం జరిగింది

# దివ్యాంగులు పి.ఎం దక్ష యోజనలో వివరాలు నమోదు చేసుకోవాలి

**- శ్రీమతి వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం)వికలాంగులు పి.ఎం దక్ష యోజనలో వివరాలు నమోదు చేసుకోవాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు. సోమవారం వనపర్తి జిల్లలోని పెబ్బేరు మండలంలో వికలాంగుల పునరావాస కేంద్రంలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వికలాంగులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని మాట్లాడుతూ మానసిక మరియు శారీరక బాల దివ్యాంగులను పునరావాస కేంద్రాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా దివ్యాంగ్ జన్ రోజ్ గర్ సేతు, దివ్యాంగ్ జన్ కౌశల్ వికాస్ పథకాల గురించి వివరించారు. దివ్యాంగులు అందరికీ కూడా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందిస్తామని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా పెబ్బేర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి.రజని




విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు.మరియు పెబ్బేర్ లోని మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలను సందర్శించి పాఠశాలలో లీగల్ లిటరసీ క్లబ్ ను ప్రారంభించి క్లబ్ లో ఉన్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు నిర్వర్తించవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమాలలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, కళాశాల ప్రధానోపాధ్యాయులు ఓబుల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత మరియు పారా లీగల్ వాలంటీర్లు సుశీల, శేఖర్ చారి పాల్గొన్నారు.

# పలు కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.





రామగుండం సెప్టెంబర్ 15, (నిజం న్యూస్)ఆర్.టి.సి.కాలనీ, కె.సి.ఆర్. కాలనీ, పద్మావతి కాలనీ, ఆర్.కె.గార్డెన్స్, మార్కండేయ కాలనీ, శ్రీ దుర్గానగర్, సాధనా నగర్, సాయినగర్ మరియు భవానీనగర్ ప్రాంతాలలో మొత్తం రూ.186.50 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయి.ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీ,మున్సిపల్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... నగరంలోని ప్రతి కాలనీకి ప్రాధాన్యత ఇచ్చి సమగ్ర అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. పౌరుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, మౌలిక వసతుల విస్తరణకు కృషి చేస్తున్నాం.ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేలా సమర్థవంతమైన ప్రణాళికతో పనులు చేపడుతున్నాం అని, తెలిపారు.

# ఒకినావా స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకా రుల ప్రతిభ

**- బంగారు వెండి కాంస్య పతకాలు కైవసం**
**- అకాడమీ ఫౌండర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్**

వేములవాడ, సెప్టెంబర్ 15,(నిజం చెపుతాం)కరీంనగర్ పట్టణంలోని రేకుర్తిలోనే సాయి మహాలక్ష్మి గార్డెన్లో షూటో రాయ్ కరాటే ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సౌత్ ఇండియా ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 కరాటే పోటీల్లో వేములవాడ ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న వేములవాడ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో మొత్తం 60 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటగా, వారిలో పలువురు బంగారు, వెండి, కాంస్య పతకాలు గెలుచుకున్నారు. మొత్తం 25 బంగారు, 18 వెండి, 12 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. అలాగే స్పారింగ్ విభాగంలో ఉప్పల పవన్ రాజ్ గ్రాండ్ చాంపియన్షిప్ కప్ ను గెలుచుకున్నారు. సాధించారు ఈ సందర్భంగా జిల్లా ఒకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, సీనియర్ మాస్టర్



అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ తమ అకాడమీ విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే పోటీ లో తమ కృషితో మంచి ప్రతిభను చూపించారని, ఇది ఎంతో గర్వించదగిన విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఒ కి నా వా స్పోర్ట్స్ అకాడమీ ఇన్స్ట్రక్టర్లు ఎం. తిరుపతి, అర్జున్ సింగ్, సిహెచ్ సూర్య జయచంద్ర ఉన్నారు.

# సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయంలో గడ్డి మందు తాగి ఆత్మ హత్య యత్నం

**- హుటాహుటిన ప్రభుత్వ ఆస్పిటల్ కు తరలింపు:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరెట్, సెప్టెంబర్ 15, (నిజం చెపుతాం)కొడుకు, కోడలు పోషించడం లేదని మనస్తాపానికి గురైన ఓ వృద్ధుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి మండలానికి చెందిన అజ్మీరా విఠల్ అనే వ్యక్తి సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో విఠల్ తన భార్య విరవ్వతో కలిసి కలెక్టరేట్‌కు వచ్చాడు. తన కుమారుడు నరేష్ నాయక్, కోడలు తమను సరిగా



పోషించడం లేదని, ఉన్న భూమిని కూడా వారే సాగు చేసుకుంటూ తమకు అన్నం పెట్టడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ క్రమంలోనే, మనస్తాపానికి గురైన విఠల్ అక్కడే పురుగుల మందు తాగాడు. వెంటనే అప్రమత్తమైన అధికారులు అతడిని చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విఠల్ అక్కడ చికిత్స పొందుతున్నాడు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి





### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం సెప్టెంబర్ 15, (నిజం న్యూస్)అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన, తాండ్ర శంకర్ తన భూమిలో వేసిన సీసీ రోడ్డు బిల్లు అడ్డుకున్న అధికారుల పై చర్యలు తీసుకుంటూ,తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈ ఈ పంచాయతీరాజ్ కు రాస్తూ విచారణ చేసి, రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు భూమయ్య తన భూమిని ఇసుక రీచ్ లేదు కు కాంట్రాక్టర్ రెండు సంవత్సరాల అగ్రిమెంట్ పై తీసుకున్నారని, గడువు ముగిసిందని ప్రస్తుతం తన భూమిలో రెండు వందల లారీల ఇసుక నిల్వ ఉందని, భూమి కౌలు ఇవ్వడం లేదని,తన సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఏడి మైన్స్ కు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన సైదం మహేష్ సర్వే నెంబర్ 42 లో గల 20 గుంటల భూమికి అసైన్మెంట్ ఇప్పించాలని కోరుతూ, దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ, అర్హతను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. ఓదెల మండల కేంద్రానికి చెందిన నాగపురి రవి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 1034 లో గల నాలుగు ఎకరాలు 20 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ,దరఖాస్తు చేయగా,తహసిల్దార్ ఓదెల కు రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో.. సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ.పీ.ఎఫ్. హైదరాబాద్ ఆఫీస్ నుండి ఎంక్వయిరీ కి వచ్చిన ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ బానోతు కేతన్....




జడ్చర్ల సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో ఈపీఎఫ్ కుంభకోణం పై విచారణ జరిపించాలని ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా మున్సిపల్ కార్యాలయానికి ఈరోజు మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి కార్మికులతో మరియు కమిషనర్ అందుబాటులో లేనందున అకౌంటెంట్ మనోజ్ , జూనియర్ అసిస్టెంట్ అనూష మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ తో యూనియన్ నాయకులు ఆకుల వెంకటేష్ తో సంప్రదింపులు జరిపారు. కార్మికులకు సంబంధించిన 2012 నుంచి 14 కు ఈపీఎఫ్ రూపాయిలు వేతనాలలో కటింగ్ చేసిన నేటికీ కార్మికుల వ్యక్తిగత అకౌంట్లో జమ కాలేదు అని మరియు చనిపోయిన46మంది కార్మికుల కుటుంబాలకు ఈపీఎఫ్ నుండి రావాల్సిన రూపాయల కూడా రాలేదని ఇట్టి విషయమై ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ అధికారులకు సూచన చేశారుత్వరలో 2012 నుంచి 14 వరకు పనిచేసిన కార్మికుల వివరాలు చనిపోయిన కార్మికుల వివరాలు త్వరగా ఇవ్వాలని మా ఈపీఎఫ్ నిధి కి మున్సిపల్ కార్యాలయం నుండి జమ చేసిన 40 లక్షల రూపాయలు కార్మికులకు లిస్టు ప్రకారము వారి వ్యక్తిగత అకౌంట్లో జమ చేస్తామని తెలిపారు.అలాగే కొత్తగా కార్మికులు 01/08 2025 నుండి ఈ తేదీ నుండి పనిలోకి వస్తే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన స్కీమ్ అర్హత కలిగి ఉంటే వారి బ్యాంక్ అకౌంట్ లో 15 వేల రూపాయలు ఈ స్కీం ద్వారా కార్మికులు%డ% ఉద్యోగులు లబ్ధి పొందొచ్చు అన్నారుఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ గతంలో పనిచేసినటువంటి మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం మూలంగా 99 లక్షల రూపాయలు పెనాల్టీ రూపంలో ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటి ప్రజాధనం దుర్వినియోగంపై స్థానిక ఎమ్మెల్యే గారు మరియు జిల్లా కలెక్టర్ ఎంక్వయిరీ చేసి దుర్వినియోగం చేసినటువంటి ఆఫీసర్ల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శానిటేషన్ విభాగం జవాన్లు, కార్మికులు, ఆఫీసు ఉద్యోగులు వాటర్ సప్లై విభాగం వారు పాల్గొన్నారు.

# కే లో ఇండియా కిక్ బాక్సింగ్ సిటీ లీగ్ ఛాంపియన్షిప్ (గర్ల్స్)2025

### - జాతీయ స్థాయికి ఎంపికైన నర్సంపేట విద్యార్థినులు
### - జానీ, శ్రీనాథ్ మాస్టర్ల కృషి ఫలితంగా సాధించిన ఘనత




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 15(నిజం న్యూస్)హనుమకొండలో వరంగల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఘనంగా జరిగిన కే లో ఇండియా కిక్ బాక్సింగ్ ఉమెన్స్ హార్డ్ స్టైల్ వెపన్ కటాస్ సిటీ లీగ్ ఛాంపియన్షిప్ (గర్ల్స్)%-%2025లో నర్సంపేట జి ఎస్ కే డి కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.13 ఏళ్ల విభాగంలో పెండ్యాల హన్సిక, ఈసం మిధున శ్రీ, ఎస్. ఐశ్వర్య,15 ఏళ్ల విభాగంలో సాహితీ, పీ. మోక్షలు వెపన్ ప్రదర్శనలో మెరిసి జాతీయస్థాయి క్రీడలకు అర్హత సాధించారు.ఈ పోటీలో తెలంగాణ వ్యాప్తంగా 20 జిల్లాల నుండి 350 మంది బాలికలు పాల్గొన్నారు.మాస్టర్ ఎస్ కే జానీ, పి. శ్రీనాథ్ శిక్షణలో నర్సంపేట విద్యార్థులు జాతీయ స్థాయికి చేరడం గర్వకారణమని నిర్వాహకులు పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా డివైఎస్ఓ సత్యవాణి, ఒలింపిక్ సెక్రటరీ కైలాష్ యాదవ్, డా. శ్రీలక్ష్మి, తెలంగాణ కిక్ బాక్సింగ్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, సెక్రటరీ మహిపాల్, హనుమకొండ ప్రెసిడెంట్ బండారి సంతోష్, ఇతర క్రీడా ప్రముఖులు హాజరయ్యారు.డివైఎస్ఓ సత్యవాణి మాట్లాడుతూ "బాలికల ఆత్మరక్షణకు ఇలాంటి క్రీడలు ఎంతో అవసరం. క్రీడల వల్ల క్రమశిక్షణతో కూడిన మంచి భవిష్యత్తు ఉంటుంది" అని అభిప్రాయపడ్డారు.విజేత విద్యార్థులను మాస్టర్లు, నిర్వాహకులు మరియు క్రీడా అధికారి సత్యవాణి అభినందించారు.

# అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ పులుసం సాంబయ్య పిలుపు




నర్సంపేట నియోజకవర్గఇంచార్జి సెప్టెంబర్ 15(నిజం న్యూస్) సెప్టెంబర్ 16 అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఆక్సిజన్ మ్యాన్, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మీడియాతో మాట్లాడుతూ ఆధునిక మానవుడు తన స్వార్థపూరిత, అనాలోచిత చర్యలతో ప్రకృతిని ధ్వంసం చేయడం వల్ల ఓజోన్ పొర దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఓజోన్ పొర సూర్యుడి నుండి వచ్చే ప్రమాదకర అతినీలలోహిత కిరణాలను అడ్డుకొని జీవరాశికి రక్షణ కల్పిస్తుందని ఆయన గుర్తు చేశారు. కానీ వాహనాలు, ఫ్యాక్టరీలు, ఏసీలు, ఫ్రిజ్‌ల నుండి వెలువడే క్లోరోఫ్లోరో కార్బన్లు, విష వాయువుల వల్ల ఈ రక్షణ కవచం పలుచబడి చిల్లులు పడుతున్నాయని వివరించారు.దీని ఫలితంగా వాతావరణ ఉష్ణోగ్రతలు పెరగడం, అంటార్కిటికా మంచు కరిగిపోవడం, సముద్ర మట్టం పెరగడం, రోగాలు విస్తరించడం, స్కిన్ క్యాన్సర్, కంటి చూపు మందగించడం, వర్షాలు తగ్గడం, పంటలు ఎండిపోవడం, అడవులు అంతరించిపోవడం వంటి విపత్కర పరిణామాలు వస్తున్నాయని హెచ్చరించారు.అందువల్ల ప్రతి ఒక్కరు పర్యావరణ సమతుల్యత కోసం పాటుపడి, జీవరాశి రక్షణ కవచమైన ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని డాక్టర్ సాంబయ్య పిలుపునిచ్చారు.

# బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించాలి అని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 15: భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు, దసరా ఉత్సవాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలసి రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల సాంప్రదాయ, సంస్కృతికి ప్రతీక అని, పూల పండుగ అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9 రోజులు జరుగనున్న నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలు తయారు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, బతుకమ్మలు ఆడిన తదుపరి చెరువుల్లో నిమజ్జనం చేస్తారు కాబట్టి గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో బతులమ్మ ఘాట్లు గుర్తించి విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రహదారులు, వీధి లైటింగ్, తాగునీరు, పరిశుభ్రత, భద్రతా చర్యలు, వైద్య సేవలు వంటి అన్ని సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ వేడుకల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోని ముఖ్యమైన కూడళ్లను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధిలైట్లు వెలిగేలా చూడాలని తెలిపారు. దసరా ఉత్సవాల ముగింపు రోజైన అక్టోబర్ 2న జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేడ్కర్ క్రీడా మైదానంలో జరిగే వేడుకలకు సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత నిర్వహించాలని డిపిఆర్వో ను ఆదేశించారు. అలాగే విద్యుత్, మంచినీటి సరఫరా, పారిశుధ్యం, భద్రత, ఆరోగ్య కేంద్రాలు, అగ్నిమాపక, ట్రాఫిక్ నియంత్రణ, ఫుడ్ కోర్ట్ ఏర్పాటు వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలు దసరా ఉత్సవాలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని సూచించారు. అక్టోబర్ 2వ తేదీన దసరా ముగింపు వేడుకలకు డా బిఆర్ అంబేడ్కర్ మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, వీక్షించేందుకు వచ్చే ప్రజలకు కుర్చీలు ఏర్పాటు చేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని పంచేలా విజయవంతంగా నిర్వహించడమే మనందరి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మ నిమజ్జన ప్రాంతాలను గుర్తించి రక్షణ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సింగరేణి ఎస్ ఓ టు జిఎం కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేసిన 67ఏటీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ అప్లోడ్ అయ్యే విధంగా పోర్టల్ ఏర్పాటు చేయాలి.

### -ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 15:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించి, అనంతరం విద్యారంగం సమస్యల పైన ఐటిఐ కాలేజీ విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. అనంతరం కాలేజీ విద్యార్థుల సమస్యలు కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని వారు అన్నారు దాంతోపాటు ఏదైతే రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 67 ఏటీసీ లలో. ఒక్కొక్క ఏటీసీలో మొత్తం ఆరు కోర్సులు ఆ ఆరు కోర్సుల్లోని విద్యార్థులకు మొత్తం మంది ఒక్కొక్క ఏటీసీ చొప్పున 172 మంది విద్యార్థులు ఉంటున్నారు.. ఇలా చూసుకున్నట్లయితే రాష్ట్ర మొత్తం ఉన్న ఏటీసీల్లో విద్యార్థుల సంఖ్య 11.524 విద్యార్థులు నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి సంబంధించి వీరికి ఆన్లైన్లో స్కాలర్షిప్ కాకపోవడం వల్ల హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు ఆటంకంగా మారిందని వారు వాపోయారు. ఈ కోర్సులో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ అప్లోడ్ అయ్యే పోర్టల్ తక్షణమే అందుబాటులోకి తీసుకువచ్చి పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందులో చదువుకునే విద్యార్థులకు స్కాలర్షి అవకాశం లేకపోవడం వల్ల ఆయా కాలేజీలో సీట్లు వచ్చిన విద్యార్థులు స్కాలర్షిప్ అప్లోడ్ అప్లై కాకపోవడం వల్ల హాస్టల్లో వార్డెన్స్ ఉంచుకునే పరిస్థితి లేదు. ఈ సమస్య వల్ల చాలామంది విద్యార్థులు వేరే కోర్సులు జాయిన్ కావడం జరుగుతుంది తక్షణమే ప్రభుత్వం స్పందించి ఏదైతే టెక్నికల్ కోర్సుల పైన ప్రజా ప్రభుత్వమని చెప్పి విద్యార్థులకు అండగా ఉంటామని చెప్పడం జరిగిందో దానిని నిలబెట్టుకోవాలని అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా మరియు జిల్లా వ్యాప్తంగా ఐటిఐ కళాశాలలో చదువుకునే విద్యార్థులు అందరినీ ఏకం చేసి ఆందోళన మరియు కార్యక్రమాలు తీసుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల విచ్చేసిన మారిషస్ ప్రధాని నవీన్ రాంగులాం

భారత పర్యటనలో ఉన్న మారిషస్ ప్రధానమంత్రి నవీన్ రాంగులాం, కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి వారి దర్శనార్థం సోమవారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. సతీసమేతంగా విచ్చేసిన ఆయనకు పద్మావతి అతిథిగృహం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.ఈ నెల 9వ తేదీ నుంచి ఆయన భారతదేశంలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా, సెప్టెంబర్ 11న వారణాసిలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవడంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా, మారిషస్‌కు భారత్ రూ. 5,984 కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది. దీంతో పాటు తీరప్రాంత భద్రత, వాణిజ్యం, సాంకేతికత సహా ఏడు కీలక రంగాల్లో ఇరు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.మంగళవారం ఆయన శ్రీవారిని దర్శించుకోనున్నారు. సెప్టెంబర్ 16తో ఆయన భారత పర్యటన ముగియనుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడటంతో పాటు, ఆర్థిక, భద్రతా రంగాల్లో సహకారానికి కొత్త మార్గాలు ఏర్పడ్డాయని అధికారులు పేర్కొన్నారు.

# ఈ నెల 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 15: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఈ నెల 17వ తేదీన ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అర్బన్ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో కూడా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అన్ని శాఖల అధికారులు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యం

**- ప్రతీ ఒక్క విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలి..**

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**




జయశంకర్ భూపాలపల్లి/గణపురం (నిజం న్యూస్) సెప్టెంబర్ 15: విద్యాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అధిక ప్రాధాన్యతనిస్తుందని, ప్రతీ ఒక్క విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య వారి మొదటి నెల వేతనం నుండి వంద మంది విద్యార్థులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు సమానత్వంతో విద్యను అభ్యసించేలా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా మారేందుకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి కూడా వేగంగా జరుగుతుందన్నారు. విద్య ద్వారా మాత్రమే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తొమ్మిదవ తరగతి విద్యార్థి మోరె జగదీశ్వర్ భరతనాట్యం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా, అతన్ని ఎమ్మెల్యే అభినందించారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొంది మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# వ్యవసాయానికి బ్యాంకులు రూ.2148 కోట్ల రుణసాయం



జడ్చర్ల సెప్టెంబర్ 15, (నిజం చెపుతాం)గత ఏడాది కంటే రూ.472 కోట్లు అధికంగా బ్యాంకుల బడ్జెట్టుఇందులో పంట రుణాలకు రూ. 1140 కోట్లువ్యవసాయ అనుబంధిత రంగాలకు రూ.1008 కోట్లుజడ్చర్ల నియోజకవర్గంలో ఈ ఏడాది పెరిగిన పంటల సాగు విస్తీర్ణం తదనుగుణంగా పెరిగిన యూరియా వాడకం గతేడాది ఇచ్చిన యూరియా 9 వేల మెట్రిక్ టన్నులుఇప్పటికే సరఫరా చేసిన యూరియా 9,134 మెట్రిక్ టన్నులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి గత ఏడాది కంటే అధికంగా జడ్చర్ల నియోజకవర్గంలోని రైతులకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2148 కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా ఇవ్వనున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ మొత్తం రుణాలలో రూ.1140 కోట్లను పంట రుణాలకు కేటాయించగా, మిగిలిన రూ.1008 కోట్లను వ్యవసాయ సంబంధిత రంగాలకు ఇస్తారని వివరించారు.నియోజకవర్గంలో గత ఏడాది వానాకాలంలో కంటే ఈ ఏడాది ఖరీఫ్ లో పంటల సాగు పెరిగిందని, దాని ప్రకారంగా యూరియా వాడకం కూడా పెరిగిందని చెప్పారు.వర్షాలు బాగా కురిసి, రైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేసిన నేపథ్యంలో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా బ్యాంకుల ద్వారా పంట రుణాలను సరళీకృత విధానంలో అందించాలని అధికారులను కోరామని సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. మొక్కజొన్న, వరి పంటల్లో యూరియా వాడకం అదికంగా ఉండటంతో నియోజకవర్గంలో యూరియాకు డిమాండ్ పెరిగిందని, పెరిగిన డిమాండ్ కు అనుగుణంగా యూరియాను సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్ మొత్తానికి 9 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరిపోయిందని, అయితే ప్రస్తుతం 14 వ తేదీ నాటికే 9,134 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించగలిగామని వివరించారు. నియోజకవర్గ రైతులకు అవసరమైన యూరియాను పూర్తి స్థాయిలో కేటాయించేలా అధికారులతో సమన్వయం చేసుకొని, జిల్లాకు యూరియా రేక్ వచ్చినప్పుడల్లా జడ్చర్లకు ఎక్కువ యూరియాను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని అనిరుధ్ రెడ్డి తెలిపారు.

# దొంగల ముఠాను పట్టుకున్న అడవి ముత్తారం పోలీసులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 15: భూపాలపల్లి జిల్లా అడవి ముత్తారం పోలీస్ స్టేషన్లో కాటారం డిఎస్పి ఏ సూర్యనారాయణ నిర్వహించిన ప్రెస్ మీట్ లో వెల్లడించిన వివరాలు అడవి ముత్తారం మండలంలో వరసగా చిన్నచిన్న దొంగతనాలు జరుగుతున్నవి అన్న ఉద్దేశంతో అడివి ముత్తారం ఎస్సై పి మహేందర్ కుమార్ మరియు వారి సిబ్బంది రాత్రిపూట గస్తీ నిర్వహిస్తుండగా సోమవారం ఉదయం 3 గంటల సమయంలో ఒక ఆటోలో నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తూ ఉంటే వారిని ఏమనపల్లి వైన్స్ వద్ద పట్టుకొని విచారించగా వారుకాటారం మండలం దేవరాపల్లి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు 1) చిగురు సంతోష్(37)తండ్రి కిష్టయ్య కులం తెనుగ, 2)బుర్రకుంట ప్రకాష్(34) తండ్రి సమ్మయ్య కులము ఎస్సీ నేతకాని, 3)జైనేని రమేష్(36) అలియాస్ నరేష్ తండ్రి భీమయ్య కులము ఎస్టి నాయకపోడు, 4)షేక్ కుదరత్(31) తండ్రి హమీద్ ముస్లిం వృత్తి ఆటో డ్రైవర్ అని తెలిసినది వారిని లోతుగా విచారించగా ఇట్టి నలుగురు వ్యక్తులు గత సంవత్సరం కాలంగా ఒక ముఠాగా ఏర్పడి వారి గ్రామానికి చుట్టుపక్కల ఉన్న మండలాలలో మారుమూల గ్రామాలకు కుదరత్ కు చెందిన ఆటోలో పగటిపూట రెక్కి నిర్వహించి రాత్రిపూట వెళ్లి దొంగతనాలు చేయడం అలవాటుగా మార్చుకున్నారు ఇలా దొంగతనాలు చేయడం వలన వచ్చిన డబ్బుతో జల్సాలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. దాన్లో భాగంగా కాటారం మండలంలో మూడు ట్రాన్స్ఫార్మర్లను, కొయ్యూరు మండలంలో రెండు ట్రాన్స్ఫార్మర్లను, పలిమలలో ఒక ట్రాన్స్ఫార్మర్, అడవిముత్తారంలో ఒక ట్రాన్స్ఫార్మర్ మొత్తం 7 ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి దాని నుండి కాపర్ వైర్ ను దొంగలించారు. మరియు అడిముత్తారం మండలంలో రోడ్డుపైన ఉన్న ఎడ్ల బండికి చెందిన ఐరన్ గిరకలను ట్రాక్టర్ బ్యాటరీని మంథని మండలంలో అరేంద వద్ద ఒక పవర్ టిల్లర్ ని దొంగిలించడం జరిగినది. వీరిని సోమవారం అరెస్టు చేసి వారి నుండి కొంత కాపుర వైరును, పవర్ టిల్లర్ ను, ట్రాక్టర్ కు చెందిన బ్యాటరీని ఎడ్ల బండికి చెందిన రెండు ఐరన్ గిరకలను స్వాధీన పరుచుకొని వారిని జ్యూడిషల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలిపినారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ మరియు వారి సిబ్బందిని కాటారం డిఎస్పి ఏ సూర్యనారాయణ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి ప్రెస్ మీట్ లో కాటారం సిఐ నాగార్జున రావు మరియు అడివి ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# అక్రమ కేసులు ఎత్తివేయకపోతే మరో ఆందోళన తప్పదు వామపక్ష నేతల డిమాండ్

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్ 15(నిజం న్యూస్) నేడు నల్ల చట్టాలు రద్దు చేయాలని మరియు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని నాడు వామపక్షాలు చేసిన పోరాటంలో భాగంగా నేడు వామపక్ష నేతలు కోర్టుకు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష నేతలు బి విజయసారథి సాదుల శ్రీనివాస్ మండల వెంకన్న గౌని ఐలయ్య లు మాట్లాడుతూ అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా నల్ల చట్టాలు కోసం వామపక్షాలు పెద్ద ఎత్తున చేసిన పోరాటంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మోడీ దిగివచ్చి రైతులకు క్షమాపణలు చెప్పాడన్నారు ఇది వామపక్షాల విజయం అన్నారు ముఖ్యంగా ఆర్టీసీ ఉద్యమంలో కేసీఆర్ రాచరిక పోకడల వల్ల అనేకమంది కార్మికులు మరణిస్తుంటే వామపక్షాల ఆధ్వర్యంలో 50 రోజుల పాటు సుదీర్ఘంగా పోరాటం చేసి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే విధంగా ముందుకు పోయామన్నారు ఈ సందర్భంగా విలీనం కావడంలో వామపక్ష పార్టీలనే కీలకపాత్ర అన్నారు వెంటనే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవచూపి అక్రమ కేసులు ఎత్తివేయాలని లేకపోతే మరో పోరాటం తప్పదన్నారు కోర్టుకు హాజరైన వారిలో వామపక్ష పార్టీల నేతలు బి అజయ్ సారథి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి తమ్మెర విశ్వేశ్వరరావు ఆకుల రాజు హా లావత్ లింగ్య నాయక్ జగ్గన్న పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న చొప్పరి శేఖర్ నర్రా శ్రావణ్ మేక వీరన్న గుణగంటి రాజు దేవేందర్ కుంట ఉపేందర్ నాగయ్య సమ్మెట రాజమౌళి రావుల రాజు తండ మాధవి కనకం పద్మ శ్రీలత సామ పాపయ్య రావుల రాజు గౌని వెంకన్న హేమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు చర్యలు చెపట్టాలి

**-కలెక్టర్ రాహుల్ శర్మ.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 15: సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని 70 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని సంబంధిత శాఖాధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తు పరిష్కార స్వభావాన్ని పిర్యాదుదారునికి తెలియ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్, సెప్టెంబర్.15, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)విద్య, వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం మండలం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ పాటశాల యందు విద్యార్థుల కిచెన్ హాల్, డైనింగ్ హాల్, మ్యూజిక్ గది,తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి బోధనాంశాల పై వారి యొక్క సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో పాటాలు బోదించాలని, షెడ్యూల్ ప్రకారం సిలబస్ ను పూర్తి చేసి పాట్యంశాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. మెనూ ప్రకారం పరిశుభ్రమమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారుఅనంతరం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని జనరల్ మేల్, ఫిమేల్ వార్డులను, పిల్లల వార్డులను తనిఖీ చేసి అక్కడి పేషెంట్ల యొక్క వివరాలను, వారికి అందుతున్న వైద్యసేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, ఆసుపత్రి కు వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వైద్యానికి సంబందించిన అన్ని సదుపాయాలని కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాదులకు సంబందించిన మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ఇట్టి తనిఖీలలో కలెక్టర్ వెంట ఈ.ఎం.ఆర్.ఎస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ జగదీశ్వర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# 17న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ముగింపు సభ

**- హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**- విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్,15(నిజం న్యూస్)భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ ఈ నెల 17న జిల్లా కేంద్రంలో జరుగుతుందని, ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటారని పార్టీ శ్రేణులు సభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను, అమరుల త్యాగాలను బిజెపి వక్రీకరిస్తుందని విమర్శించారు. రైతాంగ సాయుధ పోరాట వాస్తవ చరిత్రను ప్రజలకు వివరిస్తూ వారోత్సవాలను జరుపుతున్నామని ఆయన తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో ఈనెల 10వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా సిపిఎం మండల కమిటీల ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు, బైక్ ర్యాలీలతో పాటు వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ముగింపు సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని విఆర్ఎన్ గార్డెన్ లో జిల్లా స్థాయి ముగింపు సభ నిర్వహిస్తున్నామని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో పాటు నాయకులు పాల్గొంటారని, వివిధ మండలాల నుండి పార్టీ శ్రేణులు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అక్రమ కేసులు ఎత్తివేయకపోతే మరో ఆందోళన తప్పదు వామపక్ష నేతల డిమాండ్



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్ 15(నిజం న్యూస్)నేడు నల్ల చట్టాలు రద్దు చేయాలని మరియు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని నాడు వామపక్షాలు చేసిన పోరాటంలో భాగంగా నేడు వామపక్ష నేతలు కోర్టుకు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష నేతలు బి విజయసారథి సాదుల శ్రీనివాస్ మండల వెంకన్న గౌని ఐలయ్య లు మాట్లాడుతూ అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా నల్ల చట్టాలు కోసం వామపక్షాలు పెద్ద ఎత్తున చేసిన పోరాటంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మోడీ దిగివచ్చి రైతులకు క్షమాపణలు చెప్పాడన్నారు ఇది వామపక్షాల విజయం అన్నారు ముఖ్యంగా ఆర్టీసీ ఉద్యమంలో కేసీఆర్ రాచరిక పోకడల వల్ల అనేకమంది కార్మికులు మరణిస్తుంటే వామపక్షాల ఆధ్వర్యంలో 50 రోజుల పాటు సుదీర్ఘంగా పోరాటం చేసి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే విధంగా ముందుకు పోయామన్నారు ఈ సందర్భంగా విలీనం కావడంలో వామపక్ష పార్టీలనే కీలకపాత్ర అన్నారు వెంటనే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవచూపి అక్రమ కేసులు ఎత్తివేయాలని లేకపోతే మరో పోరాటం తప్పదన్నారు కోర్టుకు హాజరైన వారిలో వామపక్ష పార్టీల నేతలు బి అజయ్ సారథి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి తమ్మెర విశ్వేశ్వరరావు ఆకుల రాజు హా లావత్ లింగ్య నాయక్ జగ్గన్న పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న చొప్పరి శేఖర్ నర్రా శ్రావణ్ మేక వీరన్న గుణగంటి రాజు దేవేందర్ కుంట ఉపేందర్ నాగయ్య సమ్మెట రాజమౌళి రావుల రాజు తండ మాధవి కనకం పద్మ శ్రీలత సామ పాపయ్య రావుల రాజు గౌని వెంకన్న హేమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫెన్షన్ లు పెంచుకుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి



తొర్రూరు సెప్టెంబర్ 15(నిజం చెప్పుతాం)ఈరోజు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలో చేయూత ఫెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయ ముట్టడి విహెచ్పీఎస్ తోరూర్ మండల అధ్యక్షులు జెల్లా ఉపేందర్ మాదిగ అధ్యక్షతన జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు వెంకటరమణ విహెచ్పిఎస్ మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న ఎమ్మార్పీఎస్ తోరూర్ మండల ఇంచార్జ్ మంద యాకమల్లు మాదిగ మాదిగ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000,వికలాంగులకు 4000 నుండి 6000 లకు ఫెన్షన్ లు పెంచుతామని మోసం చేసి ఈరోజు ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు పెన్షన్ పెంచకపోవడం సిగ్గు చేటు అన్నారు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా 2 నెలల నుండి రాష్ట్రంలో ఫెన్షన్ ల పై పెద్ద యుద్ధం జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు, ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు,తర్వాత స్థానిక పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అనుమండ్ల యశస్విని రెడ్డి కలిసి విహెచ్పిఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు మెమోరండం ఇవ్వడం జరిగినది మాకు న్యాయం జరిగేలా చూడమని స్థానిక ఎమ్మెల్యే మొరపెట్టుకున్నారు ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ నాయకులు ధర్మారపు విష్ణు జాటోతు సుమన్ మల్సూరు రేణుక రమ యాకమ్మ సుశీల సోమ్లి రాజమ్మ అస్లీ మరియు చేయూత పెన్షన్ దారులు పాల్గొన్నారు,

# ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 15 నిజం చెబుతాం గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్ మల్లయ్య మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను శాలువా, జ్ఞాపికతో సోమవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ... అంకిత భావంతో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి మల్లయ్య సార్ కృషి చేయడం అభినందనీయమని అన్నారు. మండలంలోనే అత్యధిక విద్యార్థులు ఇక్కడి పాఠశాలలోనే ఉన్నారని, ఈ పాఠశాల అభివృద్ధి తమ వంతు సహకారం అందిస్తామని బుడిగె సతీష్ గౌడ్ అన్నారు. గతంలోనూ పాఠశాల అవసరార్థం రూ.20వేల ఆర్థిక సాయం అందించానని, అలాగే, ఈసారి సొంత ఖర్చులతో పాఠశాల భవనానికి పెయింటింగ్ వేయించానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో



చదువుతున్న పిల్లలకు ఎలాంటి అవసరం ఉన్నా.. తీర్చేందుకు ముందుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకన్న, అగ్రెం వీరస్వామి, బొల్లి సారయ్య, సమ్మెట శ్రీను, భూపతి శ్రీను, బత్తుల రామన్న, గుగ్రం ప్రభాకర్, పొడకంటి క్రాంతి, గణేష్, లోకేష్ తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

# కళాశాలల నిరవధిక బంద్..

తొర్రూరు సెప్టెంబర్ 15(నిజం చెప్పుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ పిలుపుమేరకు సమత డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు అందరూ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బందు మంగళవారం నుంచి పాటించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథ రెడ్డి మాట్లాడుతూ...గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ మరియు జూనియర్ కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్రంలోని అనేక కళాశాలలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. ఈ సమస్య మాకు మాత్రమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది కళాశాలలకు, లక్షలాది మంది విద్యార్థులకు సంబంధించినది.గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలను నడపడం ఒక అసాధ్యమైన పనిగా మారింది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేకపోతున్నాము. అద్దె, విద్యుత్ బిల్లులు, నిర్వహణ ఖర్చులన్నీ పెండింగ్‌లో పడిపోయాయి. దీనివల్ల కళాశాల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోయి, అప్పుల పాలయ్యాయి. చాలా కళాశాలలు తమ ఉ




నికిని కోల్పోయి, మూతపడే పరిస్థితికి వచ్చాయి. కొన్ని కళాశాలలు ఇప్పటికే మూతపడ్డాయి. ఈ దుస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణం.ప్రస్తుతం కళాశాలల కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మా ఆర్థిక పరిస్థితి, మా ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఈ సమస్యపై ప్రభుత్వానికి విన్నవించుకున్నా స్పందన లేదు. ఇప్పటికైనా మా సమస్యను ప్రభుత్వం వెంటనే స్పందించి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేరుస్తూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ లో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్

**- బానోతు లాల్యా ధారావత్ వీరన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్**

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 15 నిజం చెబుతాం గూడూరు మండలం,గోవిందపురం, దుబ్బగూడెం గ్రామపంచాయతీ పరిధిలో జోషి తండాలో ఇటీవల కాలంలో యాక్సిడెంట్ లో మృతి చెందిన బానోతు లాల్యా గారు మరియు ధారావత్ వీరన్న వారి ఇంటికి వెళ్లి బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, తండావాసులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే

**- విద్యుత్ శాఖ అధికారులను సన్మానించిన వాసవి క్లబ్**
**- దేశ అభివృద్ధిలో ఇంజనీర్లది ముఖ్యపాత్ర**

తొర్రూరు సెప్టెంబర్ 15(నిజం చెప్పుతాం)దేశ పట్టణ గ్రామాల అభివృద్ధిలో వివిధ శాఖల ఇంజనీర్లది ముఖ్యపాత్ర అని వాసవి క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్ అన్నారు. సోమవారం దేశ అభివృద్ధికి కీలక పాత్ర వహించిన ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వర జయంతి సందర్భంగా డివిజన్ కేంద్రంలో డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో డి . ఈ .ఏ డి ఇ లు ఏ.ఈ లను క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు నిత్య అవసరాలలో ముఖ్యమైనది విద్యుత్ కూడా అని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు వారిని సత్కరించడం జరిగిందని అన్నారు. ఏ డి ఈ మిగితా వారు స్పందిస్తూ తమను గుర్తించి సత్కరించడం మాపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఆర్ సి బిజ్జాల అనిల్ కుమార్,రీజియన్ కార్యదర్శి చౌడారపు



రాము ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు ,మహంకాళి వెంకటేశ్వర్లు , కోశాధికారి గోపారపు నిరంజన్, క్లబ్బు బాధ్యులు పాల్గొన్నారు..డి ఈ బోగెం రవి ,ఏ.డి ఈ. సి హెచ్ ఎస్ చలపతిరావు,అసిస్టెంట్ అడిషనల్ ఇంజనీర్ బైటి చంద్రం, లోక్నాథ్ రెడ్డి , ఏ.ఈ అన్న బత్తుల రమేష్ బాబు, పంజాల సుధాకర్ ,నెల్లుట్ల సింధు, జొన్నల మహేష్,సబ్ ఇంజనీర్, దామెర యాదగిరి ,గుగులోతు తరుణ్, సయ్యద్ మహ్మద్, లను పండ్లు, షీల్డ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.క్లబ్ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు చెప్పారు.

# ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



రామగుండం సెప్టెంబర్ 15,( నిజం న్యూస్)ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎం సి హెచ్ లోని ఔట్ పేషెంట్ బ్లాక్ లు,ఆపరేషన్ థియేటర్ లు,గర్భిణి స్పెషల్ వార్డులు,చిన్న పిల్లల వార్డులను,ల్యాబ్, మందుల పంపిణీ కేంద్రం ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలని, ఔట్ పేషెంట్ సేవల



సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ఎంసిహెచ్ ఆసుపత్రిలో సెప్టెంబర్ నెలలో 136 ప్రసవాలు జరిగాయని తెలుసుకున్న కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు 100, శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని,టీకాలు సకాలంలో వేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు కృషి చేయాలి

**-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 15(నిజం చెప్పుతాం)కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉషా ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ 41వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ



గెలుపు కోసం మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మహిళ నాయకురాలు సైనికుల పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 15: భూపాలపల్లి జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ హెచ్చరించారు. సోమవారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మధుసూదన్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం కంపల్సరీ అని రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్ పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలందించాలని ఎవరైనా వెళ్ళిపోయినా, కొత్తగా చేరినచో డాక్టర్లను గాని స్టాఫ్ ను గానీ యాడ్ చేయించుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగునటువంటి ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం మహిళలకు అందించునటువంటి సేవలకై స్పెషలిస్టులైన డాక్టర్లు తమ సేవలను అందించాలని కోరారు. అల్ట్రా సౌండ్ మిషన్స్ ఉపయోగిస్తున్న హాస్పిటల్స్ విధిగా ఫారం ఎఫ్ ఆన్లైన్ చేయాలని, రిపోర్టును ఆఫీసులో ప్రతినెల మూడో తేదీ లోపు సబ్మిట్ చేయాలని తెలిపారు.



లింగ నిర్ధారణ చేయడం నేరమని అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. సి సెక్షన్ ఆడిట్ ఫార్మ్ విధిగా ప్రతి నెల మూడో తేదీ లోపు ఆఫీసుకు సబ్మిట్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కోరినటువంటి ఆసుపత్రిలలో 50% రాయితీ వైద్య సేవల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు మరియు మేనేజ్మెంట్ సిబ్బంది, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి, ఇన్చార్జి డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ హింది బాష దినోత్సవం

**- ప్రిన్సిపాల్ సి.శరత్ కుమార్,ప్రభుత్వ జూనియర్ కళాశాల, వేములవాడ**

వేములవాడ, సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం) వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ హిందీ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.బారత రాజ్యాంగం గుర్తించిన 22 అదికార బాషలో హింది ఒకటి. హింది మనదేశపు సంస్కృతి, సభ్యతలకు, అభివృద్ధికి అద్దం పడుతుంది. కాబట్టి జాతీయ హింది బాషతోదినోత్సావాన్ని వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా




నిర్వహించారు, ఈ కార్య క్రమంలో బాగంగా హింది ఉపన్యాసకులు అయిన సి.వెంకటేశ్వర్లు సారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శరతకుమార్ సి. ఎస్ ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ రవీందరి, అశోక్, జయి భరత్ రెడ్డి శేఖర్, గోపి, మహేందర్ రెడ్డి, అంజయ్య, స్వప్న, జ్యోతి, అరుణ, లత, మంగమ్మ, దేవయ్య, మహెందర్, దేవెందర్. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సింగిరెడ్డి భూపతి రెడ్డి స్థూపం వద్ద సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నివాళులు

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 15, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో మాదాపురం గుట్టల్లో అమరులైన కామ్రేడ్ సింగిరెడ్డి భూపతి రెడ్డి స్థూపం వద్ద సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ తంగళ్ళపల్లి మండల కార్యదర్శి సోమ నాగరాజు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ హాజరై మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర పిలుపులో భాగంగా సెప్టెంబర్ 11 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ సాయుధ రహితంగా పోరాటంలో అమరులైన అమరవీరులను స్మరించుకుంటూ స్థూపాల వద్ద నివాళులర్పిస్తూ సభలో నిర్వహించాలని పిలుపులో భాగంగా ఈ కార్యక్రమం చేయడం జరిగింది సెప్టెంబర్ 11 రజాకాలకు దేశముకులకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటానికి పిలిపించిన రోజు ఈ పిలుపునందుదుకొని తెలంగాణలోని పల్లె ప్రజలు తిరగబడ్డ రోజు ఈ పోరాటానికి కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి రావి నారాయణరెడ్డి మోహినుద్దీన్ తదితరులు పిలుపునిచ్చారు. 48 సెప్టెంబర్ 17న మహారాష్ట్ర కర్ణాటక తెలంగాణలోని జిల్లాలను కలుపుకొని భారతదేశంలో విలీనమైన రోజు అందుకే దీన్ని కమ్యూనిస్టులు విలీన దినోత్సవాన్ని




తెలంగాణ వ్యాప్తంగా జరపాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటానికి స్వతంత్ర పోరాటానికి ఏమాత్రం సంబంధం లేని బీజేపీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మట్టి మనుషుల పోరాటం అది దున్నేవానికి భూమి కావాలని నిలదించిన పోరాటం ఈ పోరాటంలో నైజాం వ్యతిరేకంగా దేశముకులకు జమీందారులకు భూసాముల వ్యతిరేకంగా మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగింది ఈ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తూ ఇది హిందీ హిందూ ముస్లిం గొడవలుగా సృష్టించే ప్రయత్నం చేస్తుంది ఇది ముమ్మాటికి వర్గ వర్గ పోరాటమే ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాలు ప్రజలు పోరాడి సాధించుకున్నారు 4,500 మంది యుద్ధ గిరి లాల్ అమరత్వం పొందారు 3000 గ్రామాలు విముక్తి చేయబడ్డాయి అమరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా కామ్రేడ్ సింగిరెడ్డి భూపతి రెడ్డి బద్దం ఎల్లారెడ్డి రావి నారాయణరెడ్డి మహినోదిన మొత్తం తెలంగాణ అమరవీరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాల్సిందిగా కోరుతున్నాము ముఖ్యంగా సిరిసిల్ల పట్టణంలోని నడిబొడ్డున తెలంగాణ సాయుధ పోరాట వీరులు ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన బద్దం ఎల్లారెడ్డి సింగిరెడ్డి భూపతిరెడ్డిల కాన్సర్ విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు మీ సేవ లక్ష్మణ్ మంద అనిల్ చంద్రయ్య లింగయ్య పోశెట్టి రాజు రాములు బాలరాజు భూపతిరెడ్డి చందు శంకర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# టి ఎస్ సి వి ముఖ్య సలహాదారుగా నాగ నరసింహ

**- టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షులు,న్యాయవాది నర్రి స్వామి**




చౌటుప్పల్,సెప్టెంబర్15(నిజం చెపుతాం):తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ.. తెలంగాణ సామాజిక చైతన్య వేదికని రాష్ట్రవ్యాప్తంగా చైతన్య పరచడానికి చైతన్యవంతమైన హైకోర్టు న్యాయవాది వేదాంతం నాగ నరసింహను తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ముఖ్య సలహాదారుగా నియమిస్తున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగాహైకోర్టు న్యాయవాది వేదాంతం నాగ నరసింహ మాట్లాడుతూ.. నాకు రాష్ట్ర సలహాదారుగా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ ముదిరాజ్,సింగం కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి అనిమల్ల శ్రీరామ్,మండల అధ్యక్షుడు పల్లె వెంకట్ రెడ్డి,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు గజం శ్రావణ్,రాష్ట్ర నాయకుడు దువ్వ నవీన్,ఎర్రోళ్ల గిరి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ల కాన్ఫరెన్స్ వీసీ లో పాల్గొన్న జేసీ రాహుల్ మీనా..







కాకినాడ, సెప్టెంబర్ 15 (నిజం ప్రతినిధి):కలెక్టర్ల కాన్ఫరెన్స్ వీసీకి కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా హాజరయ్యారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న 4వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు సోమవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి ఆయన .. ట్రైనీ కలెక్టర్ మానీషా తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలు తిరును సమిక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశనం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీపీవో పీ త్రినాథ్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్ రత్నరాజు, ఏడి సర్వే కె.శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజ్మెంట్,విద్యార్థులు నిరసన




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 15(నిజం చెపుతాం) ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి.విద్యార్థుల డిమాండ్.లేదంటే తిరుపతికి బంధు ఇలాగే కొనసాగుతుందని హెచ్చరించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన%శీ% సందర్భంగా ఇంజనీర్స్ డే ను జరుపుకుంటారు. కానీ ఈ రోజు ప్రభుత్వ%శీ% మొండి వైఖరితో ఫి రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లు గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వని కారణంగా ఈ రోజు మోక్షగుండం విశ్వేశ్వరయ్య గుర్తుగా జరుపుకునే ఇంజనీర్స్ డే ను బ్లాక్ డే గా జరుపుకుంటున్న%శీ%దుకు చింతిస్తున్నాము అని వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మానవహారంగా విద్యార్థులు ఈ రోజు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం మరియు ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# మీ సేవలు చిరస్మరణీయం




నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం సెప్టెంబర్ 15.బదిలీ అయినా దేవరపల్లి సచివాలయం సిబ్బంది సన్మానం కార్యక్రమంలో పంచాయతీ పెద్దలు సిబ్బందిని ఉద్దేశించి మీ సేవలు చిరస్మణీయమని అన్నారు.పంచాయతీ సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబుమాజీ జెడ్పీటీసీ సభ్యుడు మచ్చల మత్స్యరాజు,ఎంపీటీసీ పోతురాజు క్రిష్ణమూర్తి ,మాజీ సర్పంచ్ గడుతూరి బాబురావు,పీసా కమిటీ కార్యదర్శి,ఉపాధ్యక్షులు కుమ్మరి రామలింగం,మచ్చల బాబురావు,శెట్టి నర్సింగపడాల్,లకే ప్రసాద్,బిజెపి మండల అధ్యక్షుడు కాకూరి శేఖర్,నాయకులు గడుతూరి అప్పారావు,సిరిబాల శ్రీనివాస్,జర్తా బాబురావు, కుమారి తదితరులు మాట్లాడుతూ గత ఐదున్నర ఏళ్లలో కరోనా సమయంలో కూడా సచివాలయ సిబ్బంది, విలేజీ వాలీంటీర్ల సేవలు అమోఘమని వాటితో పాటు మిగతా పథకాల అమలులో కూడా బాగా పనిచేసారని,బదిలీపై వెళ్ళిన మీరు చక్కగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వామి నాయుడు,ఇంజనీరింగ్ అసిస్టెంట్ మామిడి గణపతి,సన్మాన గ్రహీతలు జాన్ బాబు,మహేశ్వరీ,మొట్టడం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా నిలిచే నాయకుడు చంద్రబాబు

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే పిల్లి**



కాకినాడ, సెప్టెంబర్ 15 (నిజం ప్రతినిధి):కాకినాడ రూరల్ కరప ప్రజల కష్టాలు తెలిసి, అవసరమైన సమయంలో సహాయం అందించే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను “పిల్లి” దంపతులు లబ్ధిదారుల నివాసానికి వెళ్లి చెక్కులను అందించారు.కరప మండలం వేములవాడ గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్రీనివాస్ గత ఐదేళ్లుగా కేన్సర్తో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. ఆయన జీవించి ఉండగా పలుమార్లు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం చేసిన దరఖాస్తు చేసిన వివిధ కారణాలతో తిరస్కరించబడడంతో, మాజీ శాసన సభ్యులు పిల్లి అనంత లక్ష్మి %-% సత్యనారాయణ మూర్తి దంపతులు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో కుటుంబానికి రూ.1,05,000 ఆర్థిక సాయం మంజూరైంది. సోమవారం వారి కుటుంబ సభ్యులకు చెక్కును మాజీ ఎమ్మెల్యే అందజేశారు.

# జిజిహెచ్ లో సెక్యూరిటీ గార్డ్స్ సమస్యల పరిష్కారానికై దఫ దఫాల ఆందోళనలు



కాకినాడ,సెప్టెంబర్ 15 (నిజం ప్రతినిధి): కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్సుమస్యలు పరిష్కరించాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ ఏఐటియు సి అనుబంధం అధ్యక్షులు కే.వి.రామయ్య అధ్యక్షతన సోమవారం ఉదయం సెక్యూరిటీ గార్డ్ ఆఫీసు వద్ద నిరసనలు తెలియజేయడం జరిగింది. సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు పెంచాలని, సిఎల్ అమలు చేయాలని, మహిళల పట్ల సూపర్వైజర్ల వైఖరిని ఖండించాలని,నినాదాలు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్ జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలని, సి ఎల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అదనపు డ్యూటీల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, అనారోగ్యానికి గురైన సెక్యూరిటీ గార్డ్స్ కు సెలవులతో కూడిన జీతం మంజూరు చేయాలని, సీనియర్ సెక్యూరిటీ గార్డ్ సూపర్వైజర్ గా పదోన్నతులు కల్పించాలని,నెలవారి జీతం పదో తేదీలోపు చెల్లించాలని, మహిళల పట్ల సూపర్వైజర్ మొండి వైఖరి విడనాడాలని, మహిళను గౌరవించని సూపర్వైజర్లపై చర్యలు తీసుకోవాలని,రోస్టర్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని అమలు చేయాలని,పిఎఫ్ ఖాతా ప్రతినెల తెలియజేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ని నియమించాలని, సెక్యూరిటీ గార్డ్ యూనిఫాం కుట్టు కూలి తక్షణమే మంజూరు చేయాలని, సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలను సెప్టెంబర్ 20 తేదీ లోపు పరిష్కరించాలని లేనియెడల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు దపదపాల ఆందోళన ఉంటుందని, 29వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తామని. అనంతరం సెక్యూరిటీ గార్డ్స్ కాంట్రాక్ట్ కి, ఆసుపత్రి సూపరెండెంట్ గారికి వినతిపత్రం అందజేశావని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. అనిల్ కుమార్, డేగల మధు, మందపల్లి రాజేంద్రరావు, కాటూరి రాజు, రమణమ్మ, లోవ,అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కు 434 అర్జీలు..

కాకినాడ, సెప్టెంబర్ 15 (నిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జేడ్పీ సీఈవో లక్ష్మణరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, డీపీవో వి. రవికుమార్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు జి.రత్నమణి, ఎన్.శ్రీధర్ తదితర అధికారులు హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్ల మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం -434 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. ఈ అర్జీలకు తప్పనిసరిగా గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను(మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చున్నారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ జన్మదిన పక్షోత్సవాల. కార్యశాల



నిజం ప్రతినిధి గూడెం కొత్త వీధి మండలం సెప్టెంబర్ 15 అల్లూరి సీతారామరాజు జిల్లా.గూడెం మండలం.గూడెం కొత్త వీధి మండల న్యూస్ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గూడెం కొత్తవీధి మండలంలో సేవా పక్వాడ కార్యక్రమాలకు సంబంధించి మండల అధ్యక్షులు కాకూరు శేఖర్ ఆధ్వర్యంలో సేవా పక్వాడ కార్యశాల నిర్వహించడం జరిగింది. నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన సందర్భంగా 17వ తారీకు నుంచి అక్టోబర్ రెండో తారీకు వరకు భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర స్థాయి నుంచి బూతు స్థాయి వరకు పలు సేవా కార్యక్రమాలు చేయాలని చెప్పి ఈ కార్యాశాలలో చర్చించడం జరిగింది 17వ తారీఖున నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని మండల అధ్యక్షులు కాకూరు శేఖర్.బిజెపి ఎంపీటీసీ. రీమల రాజేశ్వరి. %వఇ% బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు. బోండ్ల చిరంజీవి. పాల్. లకె.ప్రసాద్ మండల కోశాధికారి. కరణం రామచంద్ర. మండల వైస్ ప్రెసిడెంట్. లకే రాము .మొట్టడం లక్ష్మణ్ రావు దేవరపల్లి చిన్నబాబు. ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కుడోలో గోల్డ్ మెడల్ సాధించిన మోడరన్ కాలేజీ విద్యార్థిని కీర్తి అమూల్య



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 15..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం మోడరన్ జూనియర్ కాలేజీ నందు ఫస్ట్ ఇయర్ సీఈసీ చదువుతున్న వి. కీర్తి అమూల్య ఈ నెల 14 న వైజాగ్ లో జరిగిన కుడో స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటింది. అనకాపల్లి ఎమ్మెల్యే కొనతల రామకృష్ణ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది.ఈ సందర్భంగా సోమవారం మోడరన్ కాలేజీ నందు జరిగిన అభినందన సభలో కీర్తి అమూల్యను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు. ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్.ప్రకాష్,అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ కాలేజ్ స్టాఫ్ అభినందించారు. ఈ సందర్భంగా జి.వి.రావు మాట్లాడుతూ... కీర్తి అమూల్య భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ టోర్నమెంట్లలో ప్రతిభ చాటి ఉన్నత స్థానాన్ని చేరాలని ఆకాంక్షించారు. అనంతరం కీర్తి అమూల్య మాట్లాడుతూ....తమ కుటుంబం హాసన్ బాద గ్రామంలో నివాసం ఉంటామని, తండ్రి ఆనందబాబు ఫీల్డ్ అసిస్టెంట్ కాగా, తల్లి పద్మ గృహిణి అని పేర్కొన్నారు. అక్టోబర్ లో గుజరాత్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో మెరుగ్గా రాణించడానికి కృషి చేస్తున్నానని, అలాగే అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని దేశానికి పేరు తీసుకురావడమే తన లక్ష్యమన్నారు.

# డీఎస్సీ లో మెరిసిన సంపర గ్రామ యువకుడు గొల్లపల్లి వీరబాబు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(పెదపూడి)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... సెప్టెంబర్ 15..నిజం చెపుతాం న్యూస్..పెదపూడి మండలం సంపర గ్రామానికి చెందిన గొల్లపల్లి వీరబాబు క్రీడాకారుడిగా ఇప్పటికే భారత జట్టు తరఫున తన ప్రతిభను ప్రదర్శించారు. తాజాగా విడుదలైన మెగా డీఎస్సీ ఫలితాల్లో జనరల్ కేటగిరీలో ఒకేసారి మూడు పోస్టులను సాధించి అందరి మన్ననలు పొందారు.స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) ఫిజికల్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్,మూడు పోస్టుల్లో ఆయన స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) పదవిని ఎంపిక చేసుకున్నారు.బి.ఎస్ సి గ్రాడ్యుయేషన పూర్తి చేసిన తరువాత, మాస్టర్స్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ యోగా పూర్తి చేసిన వీరబాబు ప్రస్తుతం ఐఐఐటీ నూజివీడులో ఉన్న శ్రీకాకుళం క్యాంపస్ కి వ్యాయామ విద్య హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా ఉద్యోగం చేస్తూ, %ఋజా-%2025 కి సిద్ధమై ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. అంతేకాక ఆంధ్రా విశ్వవిద్యాలయం లో వ్యాయామ విద్యలో పీహెచ్డీ (డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ) పూర్తి చేస్తున్నారుఈ సందర్భంగా వీరబాబును గ్రామ సర్పంచ్, గ్రామస్తులు అభినందించారు.

# ఆదివాసీల సమస్యలకు రాజ్యాంగ పరిష్కారం కావాలి:ఆదివాసీపార్టీ.




నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం సెప్టెంబర్ 15దేశంలో ఆదివాసీల సమస్యలకు రాజ్యాంగ పరిష్కారం కావాలని భారత రాష్ట్రపతి,ప్రధానమంత్రి,ఆంధ్రప్రదేశ్ గవర్నర్,ముఖ్యమంత్రులకు జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాన్ని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిల్లో ప్రసాద్ రావు అందించారు.దేశ వ్యాప్తంగా అబోరిజినల్ కోఆర్డినేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భారత రాష్ట్రపతి, ప్రధాని,గవర్నర్,ముఖ్యమంత్రులకు జిల్లా కలెక్టర్లు ద్వారా వినతిపత్రం అందించారు.వినతిపత్రంలో వివరాల్లోకి వెళ్తే సుప్రీంకోర్టులో కైలాస్ వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వం 5 జనవరి 2011న ఇచ్చిన చారిత్రాత్మక ఉత్తర్వులో,డాక్యుమెంటరీ ఆధారాలు ఆధారంగా,వాస్తవ నివేదికలు మరియు పరిశోధనలను ఉదాహరించిన నివేదిక నిరూపితమైన సత్యాన్ని అంగీకరిస్తూ భారత దేశంలోని అసలు నివాసితులు,వారసులు ఆదివాసీలని,భారతదేశానికి మూల బీజాలు,మూల జన్మ మరియు మూల నేల అయిన 12 కోట్ల మంది ఆదివాసిలకు రాజ్యాంగ పరమైన అన్యాయం జరుగుతుందని,26 జనవరి 1950 నుండి 13 సెప్టెంబరు 2025 వరకు ఆదివాసీల యాజమాన్యంలోని లేదా నియంత్రిత లేదా ఆక్రమిత ఆధాయం లేదా పచ్చిక బయళ్ళు లేదా అటవీ భూమిని ప్రభుత్వం యంత్రాంగం ఎంత లాక్కుందో సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఒక కమిటీ వేసి శ్వేతపత్రం విడుదల చేసి మొత్తం భూమిని రాజ్యాంగ లీజుగా నమోదు చేసి తగిన రాయల్టీ చెల్లించాలని,1871లో బ్రిటీషు ఇండియాలో జనాభా లెక్కల ప్రారంభం అయినప్పటినుండి 1931 వరకు ఆదివాసీలకు ప్రత్యేక మత కాలమ్ కోడ్ ఉండేది,తదుపరి జనాభా లెక్కలలో ఆదివాసీలకు స్వతంత్ర మత కాలమ్ కోడ్ లేదు జనాభా లెక్కలలో ఆదివాసీలకు స్వతంత్ర మత కాలమ్ కోడ్ ఉండాలని,ఎనిమిదో షెడ్యూల్డ్ లో ఆదివాసీల భాషలను చేర్చాలని,షెడ్యూల్డ్ ప్రాంతాల నదులలో గిరిజనులకు నీటి రిజర్వేషన్ ఉండాలని,షెడ్యూల్డ్ ప్రాంతంలో అడువులలో ఆదివాసీలకు సాంప్రదాయక అడ్డంకులు లేని కదలికలను కొనసాగిస్తూ, అటవీ చట్టాలను సవరించాలని,షెడ్యూల్డ్ ప్రాంతంలో ఇంగ్లీషు మద్యం వ్యాపారం నిషేధించాలని,ఐదో షెడ్యూల్డ్ లోని ఆర్టికల్ 244(1)స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని,నాన్ షెడ్యూల్డ్ ప్రాంతంలో గల ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలని,ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నాడు శెలవు ప్రకటించాలని,గిరిజన ఉప ప్రణాళిక బడ్జెట్ వినియోగించాలని,దేశ రాజధాని ఢిల్లీతో పాటు 10 షెడ్యూల్డ్ ప్రాంత రాష్ట్ర రాజధానులలో ఆదివాసీ భవన్ లు నిర్మించాలని,దేశ వ్యాప్తంగా ఒకే దేశం ఒకే విద్యా వ్యవస్థ అమలు చేయాలని,ఆధివాసీ హక్కులు,చట్టాల అమలు చేయని జిల్లా అధికారులు జవాబుదారీ ఉండడానికి చట్టం చేయాలని, నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాలు నియంత్రణ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,జిల్లా స్థాయిలో గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయాలని,షెడ్యూల్డ్ కానీ ప్రాంతం నుండి వచ్చిన ఆదివాసీల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేయాలని,వారసత్వంగాపరిగణించబడి, దాని వారసత్వ సంపదగా నమోదు చేసి పరిరక్షించాలని,శ్రీమాన్,కేవాడియా(గుజరాత్) మరియు హస్టియ అరణ్య (చత్తీష్ఘర్) ఆదివాసీలపై జరుగుతున్న అమానీయమైనా రాజ్యాంగ విరుద్ధమని అన్యాయాన్ని వెంటనే ఆపాలని,బస్తర్ (ఛత్తీస్ఘర్)ఆదీవాసీలకు జీవించే హక్కు హరించడంలో ప్రభుత్వ పోలీసులు మరియు పారామిలిటరీ దళాలు కార్యకలాపాలను వెంటనే ఆపి,చర్చల ప్రక్రియను అవలంబించాలి. శ్రీమాన్ ఆదివాసీ ప్రకృతి శక్తి పూర్వీకుల శక్తి పూజా సామాగ్రి మహువా సారం ఆదివాసీలకు పేటెంట్ ఇవ్వాలని,దేశ వ్యాప్తంగా ఉన్న ఆదివాసీలకు ఉచిత రోడ్డు టోల్ ఉద్యమం కోసం స్వదేశీ కార్డు జారీ చేయాలని కోరుతూ వినతిపత్రం అందించడం జరిగింది.

# క్యాన్సర్ వ్యాధిని పారదోలదాం - ఎమ్మెల్యే నల్లమిల్లి

**- బలభద్రపురంలో బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ %డ% రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి**



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 15తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ %డ% రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో "క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్" లను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ బలబద్రపురం గ్రామంలో క్యాన్సర్ వ్యాధి ప్రభాలుతా ఉందని ఎక్కువ మంది ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడుతూ ఉన్నారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలలో ఆ విషయం గురించి ప్రస్తావించడం ప్రభుత్వం కూడా సత్వర చర్యలు చేపట్టడం జరిగిందని. ప్రభుత్వం ఇక్కడ ఇంటింటికి స్క్రీనింగ్ టెస్ట్ లు చేయాలని తలపెట్టినప్పుడు కొంతమంది తప్పుడుగా ప్రచారం చేయడం సోషల్ సిగ్మా వస్తుందని ఆస్తుల విలువ తగ్గిపోతుందని దుష్ప్రచారం చేయడంతో ప్రజలలో ఒక భయాందోళనలు పరిస్థితి నెలకొని స్క్రీన్ టెస్ట్ లు పట్ల స్పందన లేకపోవడం జరిగిందని. అటువంటి పరిస్థితుల్లో ఆరోజు ప్రజలలో నెలకొన్న భయాందోళనల దృష్ట్యా మూడు రోజుల తర్వాత ఆ క్యాంపు ని విరమించుకోవడం జరిగిందని,మరో ప్రక్క ఇక్కడ ఇటువంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయని అన్వేషించేందుకుగాను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు స్టడీ చేయడం జరుగుతుందని,వాళ్లు కూడా నీరికి ఈ అసైన్మెంట్ అప్పచెప్పడం జరిగిందని,వారు ఆరు నెలలుగా డిఫరెంట్ డిఫరెంట్ శాంపిల్స్ కలెక్ట్ చేస్తూ అలాగే ఈ చుట్టుపక్కల ఉన్న వివిధ కాలుష్య పరిశ్రమల నుండి వచ్చే వాటి శాంపిల్స్ ని కూడా కలెక్ట్ చేసి స్టడీ చేశారని,రంగరాయ మెడికల్ కళాశాల వారు ఇక్కడ పరీక్షలు నిర్వహించి 1,295 మందికి పరీక్షలు చేస్తే వాటిలో 65 మంది క్యాన్సర్ పేషెంట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని,ఇది నేషనల్ యావరేజ్ కంటే చాలా ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో నేషనల్ మీడియా ఈ సంఘటనపై స్పందించడం దాంతో బాలకృష్ణ,నారా బ్రాహ్మణి బలభద్రపురం గ్రామంలో క్యాన్సర్ పేషంట్లకు సహాయం అందించాలని నిర్ణయించుకోవడం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా సాయం అందించాలని వారు తనతో మాట్లాడడం తద్వారా ఈరోజు ఇక్కడ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని .ప్రతినెలా మూడేసి రోజులు చొప్పున మూడు నెలల పాటు ఇక్కడ క్యాంప్ ఏర్పాటు చేసి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి అవసరమైన వైద్య సహాయం చేయడం జరుగుతుంది.మోమోగ్రఫీ ఎక్సరేసు అల్ట్రాసౌండ్ ఇవన్నీ తీసుకొని రావడం జరిగిందని,అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అనుమానితులకు అవసరమైన వైద్య సహాయం చేయడం జరుగుతుందని,ఇందుకు సహకరించి గ్రామంలో ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేయవలసిందిగా అందరినీ కోరారు.ఈ కార్యక్రమంలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సిబ్బంది,అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, బలబద్రపురంబలభద్రపురం ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 స్విమ్మింగ్ పోటీలకు పందలపాక విద్యార్థులు



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 15తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు శుక్రవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కాకినాడ స్విమ్మింగ్ పూల్ నందు జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 స్విమ్మింగ్ క్రీడ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పందలపాక పాఠశాలకు చెందిన సిహెచ్ కార్తీక్ సూర్య స్విమ్మింగ్ 50 మీటర్స్ ఫ్రీ స్టయిల్ 42 సెకండ్లు మొదటి స్థానం ఎల్ సతీష్50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ 1.02 సెకండ్స్ లోద్వితీయ స్థానం గుత్తుల దినేష్ వర్ధన్ కుమార్800 మీటర్స్ ఫ్రీ స్టైల్ 5.54 సెకండ్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. వీరు త్వరలో జరిగే ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజారెడ్డిని అభినందించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉన్నత స్థానానికి వెళ్లేలా ప్రోత్సహించడం జరుగుతుందని స్విమ్మింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యువ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది అని వ్యామ ఉపాధ్యాయుల శిక్షణలో పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు ఎంపికైన క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు,అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు,ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరి రెడ్డి,తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పంపన వీర సత్యనారాయణ,జక్క వీరభద్రం,కళాశాల సీనియర్ ఉపాధ్యాయులు నాగబాబు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,గ్రామస్తులు,నాయకులు,విద్యార్థిని విద్యార్థులు అభినందించారు

# చల్లా నర్సింహరెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు..






శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీయుఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 124ఆల్విన్ కాలనీ డివిజన్, హైదర్ నగర్ డివిజన్, మియాపూర్ డివిజన్, హఫీజ్ పేట్ డివిజన్,కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ డివిజన్ లలో టీపీసీసీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, మాధాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బర్త్ డే కేక్ లు కట్ చేసి అంగ రంగ వైభవంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జన్మదినవేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,నాయకురాళ్ళు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు,టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు,నాయకురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాళ్ళు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు తదనంతరం అందరూ కలిసి మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని చంద్ర గార్డెన్ నందు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొనటం జరిగింది.ఈకార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు, నాయకులు మధుయాష్కి గౌడ్ ,స్పోర్ట్స్ చైర్మన్ మరియు రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్ శివసేన రెడ్డి ,నియోజకవర్గం నాయకులు,టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు,డీసీసీ నాయకులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

# కొమరిపాలెం గ్రామంలో నూతనంగా రెడ్డి సంక్షేమసంఘంకార్యవర్గప్రమాణ స్వీకార మహోత్సవం




నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 15 తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పడిన కొమరిపాలెం రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం అతిరథ మహారాజుల మధ్య ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా గ్రామంలోని రెడ్డి కులస్తులందరూ ఏకతాటి మీదకు వచ్చి ఈ సంఘం ఏర్పాటు చేయడంతో ఆదివారం సాయంత్రం కొమరిపాలెం గ్రామంలోని కళ్యాణమండపం వద్ద ప్రమాణ స్వీకార ఉత్సవం అట్టహాసంగా జరిగింది. సంఘం అధ్యక్షులుగా ద్వారంపూడి వెంకటరెడ్డి (డీవీఆర్), గౌరవ అధ్యక్షులుగా కొవ్వూరి సత్యనారాయణరెడ్డి( సత్తిబాబు), తాడి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మండ ప్రసాద్ రెడ్డి తదితర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. టిడిపి, వైయస్సార్సీపి పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక రైస్ మిల్లుల అధినేతలు, పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రముఖ వైద్యులు ఒకే వేదికపై ఆసీనులు కావడంతో ఈ కార్యక్రమానికి ప్రాముఖ్యత సంతరించుకుంది. ఎక్కడ జరిగనటువంటి అట్టహాసంగా కొమరిపాలెం గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారోత్సవం జరగడంతో పండగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి వీ రెడ్డి, కోశాధికారి మల్లిడి సూరారెడ్డి, యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, టిడిపి యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, కేపిఆర్ ఇండస్ట్రీస్ అధినేత కొవ్వూరి పాపారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కర్రి వెంకట ముకుంద రెడ్డి, డాక్టర్ జి ఎస్ ఎన్ రెడ్డి, డాక్టర్ తేతల నవీన్ రెడ్డి, సూరారెడ్డి నర్సింగ్ హెూం అధినేత డాక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేసిన మారబోయిన రవి యాదవ్.




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్లోని సోమవారం పాపిరెడ్డి కాలనీ అండర్పాస్ రైల్వే బ్రిడ్జ్, గోపీనగర్ మరియు నెహ్రూ నగర్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ప్రజావాణి కార్యక్రమంలో ఐఎఎస్ అధికారి హేమంత్ భోర్కడే కి మరియు డిప్యూటీ కమిషనర్ వి. ప్రశాంతి కి వినతి పత్రం అందజేశారు.అండర్పాస్ బ్రిడ్జి ప్రధాన రహదారి ఈ రోడ్డుపై రోజుకు 40 నుండి 50 వేయిల మందికి పైగా ప్రయాణిస్తుంటారు మరియు మధ్యతరగతి ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.లింగంపల్లి బ్రిడ్జ్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ జామ్ అవుతుంది,వర్షాకాలంలో నీటి నిల్వలు మరింత తీవ్రమవుతాయి.పాఠశాలకు వెళ్లే పిల్లలు మరియు ఆఫీసు కు వెళ్లే ఉద్యోగులకు ఆసావకార్యం కలుగుతుంది. గోపి నగర్ మరియు నెహ్రు నగర్ ప్రజా సమస్య: తాగునీటి సరఫరా: సమయం సరిపోవడం లేదు , స్పీడ్,తగ్గుతుంది. పైపులు పూర్తిగా దెబ్బతిన్నాయి, నీరు రోడ్లపై ప్రవహిస్తుంది, స్తంభాలపై దీపాలు లేవు, వైర్లు తెగిపోయే స్థితిలో ఉన్నాయి,మురికినీటి నిల్వలను తక్షణం తొలగించాలి,డ్రైనేజీ పైపులు పూర్తిగా మార్చాలినిత్యం నియమిత సమయంలో నీటి సరఫరా నిర్ధారించాలివిద్యుత్ సౌకర్యాలు పునరుద్ధరించాలి.అని రవి యాదవ్ పేర్కొన్నారు. రవి యాదవ్ మాట్లాడుతూ ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం ప్రభుత్వం యొక్క మొదటి బాధ్యత. ఈ సమస్యలు తక్షణం పరిష్కరించేలా మేము నిరంతరం పోరాటం చేస్తాము అన్నారు.ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, సుమన్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, పవన్, స్వామి, శ్రీశైలం యాదవ్, రాజు గౌడ్, వడ్డే శ్రీనివాస్, ప్రవీణ్ యాదవ్, శంకర్, మున్నా, దివ్య, నిరూప తదితరులుపాల్గొన్నారు.

# మొగిలిగిద్ద పాఠశాలలో జనార్దన్ రెడ్డి పదవి విరమణ మహోత్సవం

**- ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**




షాద్ నగర్ సెప్టెంబర్ 15( నిజం చెపుతాం)బీ ఏ రంగంలోనైనా పదవి విరమణ సహజమని విరమణ కేవలం ఉద్యోగానికెనని వారి సేవలు సమాజా శ్రేయస్సుకు ఎల్లపుడు అందించాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.మొగిలిగిద్ద పాఠశాలలో ఉపాధ్యాయలు జనార్దన్ రెడ్డి పదవి విరమణ మహోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఉపాధ్యాయులు జనార్దన్ రెడ్డి గారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని వారు అందించిన సేవల ద్వారా అన్ని రంగాలకు నాణ్యమైన ఉద్యోగులను అందించడంలో ముఖ్యపాత్ర ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ,బీఆర్ఎస్ నాయకులు ఎలికట్ట శేరి శ్రీనివాస్ రెడ్డి మరియు మొగిలిగిద్ద పాఠశాల యాజమాన్యం, గ్రామ నాయకులు గుట్ట రాజు,అన్వారీ రాజు తదితరులు పాల్గొన్నారు..

# సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసి వినతిపత్రం అందజేసిన : తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం



సోమాజిగూడ, సెప్టెంబర్ 15(నిజం చెప్తాం):కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రేషన్ డీలర్లకు నెలకు గౌరవ వేతనం రూ.5,000/- ముందుగా, ప్రజాభిప్రాయం మేరకు రేషన్ షాపుల్లో కార్డుదారులకు సన్నబియ్యం అందజేస్తున్నందుకు, క్రొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. అలాగే, ప్రజా పంపిణీ పథకంలో ఉత్తమ పంపిణీ వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రానికి లభించిన జాతీయ అవార్డు మనందరికీ గర్వకారణం. ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో రేషన్ డీలర్ల కృషి, సేవలు అత్యంత కీలకమైనవని దయచేసి గమనించగలరు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో, పార్టీ ఎన్నికల విజయంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు కృషి చేసిన సంగతిని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాము. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల విజయంకోసం మేము కట్టుబడి ఉంటామని హామీ ఇస్తున్నాము. కావున, మాపై తమ దయాదృష్టి కరుణించి వారి సమస్యలను పరిష్కరించాలాని మనవి చేశారు.

# జిపిఓల నియామాపకం

**- తాహసిల్దార్ వినయ్ సాగర్..**



మాడ్గుల సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం): మండలానికి12 మంది జిపిఓ లను రాష్ట్ర ప్రభుత్వం నియమించగా 11 మంది జిపిఓలు తాహసిల్దార్ కార్యాలయంలో రిపోర్టు చేసినట్టు మండల తాహసిల్దార్ వినయ్ సాగర్ చెప్పారు.ఆయన తెలిపిన వివరాల మేరకు వెంకటయ్య కొలుకులపల్లి,కృష్ణ ఇర్విన్,స్వామి కలకొండ,సబిత అన్నే బోయనపల్లి, జంగయ్య అప్పారెడ్డిపల్లి, యాదగిరి ఆవ్రు ంౕ ు ప్ల్లి, జగౕదీష్ బ్రాహ్మణపల్లి,మల్లయ్య మాడ్గుల,శ్రీనివాస్ ఆర్కపల్లి, రాజేందర్ అందుగుల, మహేష్ నాగిళ్ళ,వీరిని మండలంలోని ఆయా గ్రామాలకు గ్రామ పరిపాలన అధికారులు గా ప్రభుత్వం నియమించినట్టు ఆయన తెలిపారు. ఆయా గ్రామాలలోని రైతులు వీరి సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# బోరు మోటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



మాడ్గుల సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం): మండలంలోని ఆవురుపల్లి,నల్లవారి పల్లి గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న స్వయంభు శ్రీ కంతమహేశ్వర స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటర్ ను సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించే కంత మహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆలయం ఆవరణలో జి ఎల్ ఎస్ ఆర్ వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ కు సూచించారు.అదేవిధంగా ఆలయం చుట్టూ ప్రహరి గోడ, ఆలయం ఆవరణంలో సిసి రోడ్డు నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేస్తానని ఆలయ నిర్మాణ కమిటీకి హామీ ఇచ్చినట్లు మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గౌని నరసింహ గౌడ్ చెప్పారు. వీటితోపాటు బీసీ కమ్యూనిటీ భవనానికి ఐదు లక్షలతో ఫౌండేషన్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడు, పిఏసిఎస్ డైరెక్టర్లు జెల్ల రమేష్ గౌడ్,సంపత్ కుమార్, కొప్పుల జగన్ గౌడ్,బాలమోని వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచులు ఏర్పుల జంగయ్య,గొర్రె రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్,నాయకులు సూదిని కొండల్ రెడ్డి సూదిని శ్రీనివాస్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ బాలమోని రవికుమార్ గౌడ్,వైస్ చైర్మన్ గజ్జె కృష్ణయ్య గౌడ్, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు గౌని నారాయణ గౌడ్, గౌని లాలయ్య గౌడ్, గౌడ సంఘం నాయకులు గౌని నిరంజన్ గౌడ్, అల్వాల వెంకటయ్య గౌడ్, బాల మోని కృష్ణయ్య గౌడ్, కేశ మోని శ్రీనివాస్ గౌడ్,బాలమోని మల్లేష్ గౌడ్, గౌని చిన్న నరసింహ గౌడ్, మారుపాకుల వెంకటనారాయణ గౌడ్, మారుపాకుల వెంకటయ్య గౌడ్,బాల మోణి కాటంరాజు గౌడు,బాలమోణి వెంకటయ్య గౌడ్,బాలమోని గణేష్ గౌడ్, గౌని శ్రీనివాస్ గౌడ్,గజ్జె సత్యం గౌడ్, వెంకట్ రెడ్డి,శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**- విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనములో సెప్టెంబర్ 28 న విరాట్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం) ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 17వ తేదీన శ్రీ విరాట్ విశ్వకర్మ పెద్ద మహోత్సవాన్ని జరుపు కుంటామని కానీ 17 వ తారీకు వరకు భారీ వర్షాల మూలంగా కమిటీ సభ్యులందరూ సమావేశము నిర్వహించి ఆ కమిటీ సభ్యుల ఈ సంవత్సరము 17 9 25 రోజున జరపవలసిన యజ్ఞ మహోత్సవాన్నిసెప్టెంబర్ 28 న ఆదివారం ఎప్పటిలాగే విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం వెల్ఫేర్ సంఘ ప్రాంగణం నందు జరుపుటకు తీర్మానం అయినది కావున యావన్మంది విశ్వకర్మలు శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవములు ఈ సంవత్సరము సెప్టెంబర్ 28వ రోజున హాజరై యజ్ఞ కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అన్నప్రసాద లను స్వీకరించి స్వామివారి కరుణ కటాక్షములను పాత్రులు కాగలరని కోరుచున్నాము అన్నారు ఈ సమావేశంలో అధ్యక్షులు సుంకోజు రమేష్ చారి ప్రధాన కార్యదర్శి సువర్ణ చారి కోశాధికారి నాగోలు రామాచారి కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను నాణ్యతగా నిర్మించాలి

**- ఎమ్మెల్యే కసిరెడ్డిషనారాయణరెడ్డి...**



మాడ్గుల సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం):గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులను నాణ్యతగా నిర్మించాలని నిర్మాణ పనులను పంచాయతీ రాజ్,ఎంపీడీవో చొరవ చూపాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు.సోమవారం మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో 10 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినడంతోపాటు లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్,మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి,మాజీ ఎంపిటిసి కొత్త పాండు గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్లు బొజ్జ జగ్పాల్ రెడ్డి, కొప్పుల జగన్ గౌడ్, ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్లు పల్లె జంగయ్య గౌడ్,ఉడుతల యాదయ్య గౌడ్, సంపత్ కుమార్,జెల్ల రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు బడేల జంగయ్య,ఏర్పుల జంగయ్య, నాయకులు సూదిని కొండల్ రెడ్డి,సూదిని శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు గౌడ్,నందీశ్వర్ గౌడ్, వెంకటయ్య గౌడ్, కళ్ళ తిరుపతిరెడ్డి,ఓం ప్రకాష్ రెడ్డి, కొండల్ రెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ ఓయూ ఓయూ 3 4 5వ క్యాంపు లలో నివాసులకు తీవ్ర ఇబ్బందులు

**- వర్షపు నీటితో నిండిపోయిన రహదారులు**

**- మాజీ యూత్ అధ్యక్షుడు కంద శ్రవణ్ రెడ్డిని కలిసిన కాలనీ యువకులు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం) హబ్సిగూడ డివిజన్ లో హబ్సిగూడా %శీ% యు 3.4.5వ క్యాంప్స్ బస్తి లో వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతూ బస్తీలకు వెళ్ళే రహదారులు ఇబ్బందికరగ మారడంతో, బస్తి యువకులు అందరూ కలిసి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి దృష్టికి తీసుకురావడం తో వారి సమస్య పట్ల స్పందించి అక్కడ పర్యటించి వారి సమస్యలు తెలుసుకోవటం జరిగింది బస్తి సమస్యను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేస్తామని వాళ్ళకి మనోధైర్యం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్ , డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా) సీనియర్ నాయకులు జావిద్ హబ్సిగూడా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్ సాయికిరణ్,అసలం ఇర్ఫాన్ ఖలీమ్. అల్తాఫ్,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర పోలీస్ నిరుద్యోగ జె ఎ సి ఆవేదన



సోమాజిగూడ, సెప్టెంబర్ 15(నిజం చెప్తాం): 2022 వ సంవత్సరంలో వచ్చిన పోలీస్ నోటిఫికేషన్ ఇన్నేళ్లు అవుతున్నా మరొక నోటిఫికేషన్ రాకపోవడం బాధాకరం అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ నిరుద్యోగ జె ఎ సి ఆవేదన వ్యక్తం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జె ఎ సి సభ్యులు నవీన్ పట్నాయక్, ఆకాష్ గౌడ్, శంకర్, శింబు నాయక్, వంశీ, లోకేశ్, సాయి, రఘు, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఒకసారి పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేశారని,నాటి నోటిఫికేషన్ లో జి ఒ నెంబర్ 46 ద్వారా చాలా మంది తెలంగాణ లోని నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని దీనికి ప్రధాన కారణం ఆంధ్ర వ్యక్తి బోర్డు చైర్మన్ గా ఉండడమే అని,నాడు హైకోర్టు లో స్టే ఉండగా ఫలితాలను విడుదల చేశారని,ఈవెంట్స్ లో తప్పులు జరిగాయని కోర్టు కు వెళ్లినా దానిని అతనే కొనసాగించాడని పేర్కొన్నారు. ఆ కారణం వల్ల మెరిట్ ర్యాంకు సాధించిన గ్రామీణ ప్రాంత నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.గత ప్రభుత్వంలో చేసిన తప్పులే ఈ ప్రభుత్వంలో కూడా ఆయన చేస్తున్నారని, తక్షణమే 20 వేల పోలీస్ ఉద్యోగాల భర్తీ కి జి ఒ 46 మినహాయించాలని, అర్హత వయసు 35 కు పెంచడమే కాకుండా,స్థానికతను ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివిన ఆధారంగా పరిగణించి నోటిఫికేషన్ విడుదల చెయ్యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు నిరుద్యోగ జేఏసీ సభ్యులు నవీన్ పట్నాయక్, ఆకాష్ గౌడ్, శంకర్, శింబు నాయక్, వంశీ, లోకేశ్, సాయి, రఘు, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్లోని అన్ని పార్కులకు మహర్దశ కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ( యు బి డి) హార్టికల్చర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ తో కలిసి డివిజన్లోని పలు కాలనీల లోని పార్కులను సందర్శించి సాంక్షన్ అయిన పనులను పర్యవేక్షిస్తూ కొత్త పనులకు సాంక్షన్ ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది బాలాజీ ఎన్క్లేవ్ కాలనీ పార్కులో కాంపౌండ్ వాల్ కు మరమ్మత్తు వాల్ పెయింటింగ్, అదేవిధంగా నూతన గేట్ ని వాటర్ బోర్ ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. బాలాజీ ఎంక్లేవ్ లోని ఫ్రీడమ్ పార్కులో సాంక్షన్ అయిన వాకింగ్ ట్రాక్ నీ బెంచీలను ప్రహరీ గోడను వెంటనే కాంట్రాక్టర్ తో పనులను చేపియాల్సిందిగా కోరడం జరిగింది నార్త్ కళ్యాణపురిలో కాలనీలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ నీ పార్కు బయటకి షిఫ్ట్ చేయాల్సిందిగా సాంక్షన్ అయిన వాచ్మెన్ రూముని, టాయిలెట్స్ ని వెంటనే కాంట్రాక్టర్ తో చేపియాల్సిందిగా కోరుతూ, పార్కులో ఆకతాయిలు గంజాయి సేవిస్తున్నారని పార్కులో ఉన్న మొక్కలను ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ నీ విరగొట్టిన విషయాన్ని వారి దృష్టికి తీసుకు వెళ్తూ పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది కళ్యాణపురి పార్కులో జిమ్ ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది.బ్యాంక్ కాలనీ పార్కులో వాచ్మెన్ రూమ్, సీసీ కెమెరాలు, చిల్డ్రన్ ప్లేకుమెంట్ నీ అదేవిధంగా టాయిలెట్లను ఈశాన్యం మూల నుంచి తొలగించి వేరే మూలకి మార్చసిందిగా కోరడం జరిగింది. బాలాజీ ఎంక్లేవ్ రాఘవేందర్ నగర్ కాలనీలో ఆనుకొని ఉన్న పార్కులో వాకింగ్ ట్రాక్, గజబు, బెంచీలు ఓపెన్ జిమ్ మరియు ప్లే టేబుల్స్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది హార్టికల్చర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ పూర్ణ మాట్లాడుతూ పార్కులలో కావాల్సిన నూతన ప్రతిపాదనలను వీలైనంత తొందరలో సాంక్షన్ చేయిస్తానని , అదేవిధంగా శాంక్షన్ అయిన పనులను వెనువెంటనే కాంట్రాక్టర్లతో పూర్తి చేయిస్తానని తెలిపారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డిప్యూటీ డైరెక్టర్ అన్నపూర్ణ కు శాలువా తో సత్కరించి బాలాజీ ఎంక్లేవ్ పార్కులో నూతన గజబోని గార్డెన్ గ్రాస్ ను నూతన బెంచీలను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,కోకొండ జగన్, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వలి, నార్త్ కళ్యాణపురి అధ్యక్షులు శివారెడ్డి కళ్యాణపురి సెక్రటరీ వికాస్ , బ్యాంకు కాలనీ అధ్యక్షులు గఫూర్ కార్యదర్శి సందీప్ భూషణ్, వెంకటేశం వారి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు

# రామంతపూర్ లో విజయదశమి రావణ సంహార మేళా ఉత్సవాలు

**- ఉత్సవ సమితి అధ్యక్షులు గా వల్లపు జగన్ యాదవ్**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 17 (నిజం చెపుతాం)రామంతపూర్ లో అంగరంగ వైభవంగా జరిగే విజయదశమి రావణ సంహార ఉత్సవాల కు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి కమిటీ చైర్మన్ బుర్ర రాజేశ్వర్ వైస్ చైర్మన్ ముత్తినేని జగదీష్ ఉత్సవ సమితి అధ్యక్షులు వల్లపు జగన్ యాదవ్ ప్రధాన కార్యదర్శి తాళ్ల బాలకృష్ణ గౌడ్ , రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగల సంతోష్ గుప్తా బిజెపి సీనియర్ నాయకులు, దేవసాని బాలచందర్ రేవు నర్సింహా కురుమ ఇటుకల వెంకటేష్, బొడ్డు రవీందర్,వెంపటి శ్రీనివాస్,కొంపల్లి ఉపేందర్, సురేష్,బొడ్డుపల్లి ముత్యం, మధుసూదన్,దర్శనల సుధాకర్, శైలందర్, మహేశ్వర్ రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 15(నిజం చెపుతాం ) నారాయణఖేడ్ నియోజకవర్గం లోనీ నాగల్ గిద్ద మండలం మరియు మనూర్ మండలాలలో ఇటీవల కురిసిన అధిక వర్షానికి సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని సోమవారం సబ్ కలెక్టర్ గారి కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి గారికి వినతి పత్రాన్ని అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..ఇటీవల కురిసిన అధిక వర్షాలకు ఈ రెండు మండలాలలో సింగూరు బ్యాక్ వాటర్ ద్వారా వరి, పత్తి పెసరు మినుము సోయాబీన్ తదితర పంటలు నీట మునిగాయని దీని ద్వారా ఆ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి ప్రభుత్వం తరఫున వెంటనే నష్టపరిహారం అందించేలా చూడాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే గారితో పాటు. నాగల్ గిద్ద మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ ఎంపీటీసీ నందు పటేల్, అశోక్ పాటిల్, శంకర్ పటేల్, సోపన్ పటేల్, వెంకట్ రాజ్యు, ఉల్లెప్ప మేత్రి, బాలాజీ, నాందేవ్ తదితరులు ఉన్నారు.



# రూ.1 కోటి తో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

**- అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం) ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు సోమవారం రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ హిల్స్ కాలనీ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 93లక్షల తో సీసీ రోడ్లు 7లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను ఏఈ రాజ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు ఉప్పల్ హిల్స్ 40 ఫీట్ రోడ్డు నుండి హనుమాన్ దేవాలయం వరకు 65 లక్షలతో తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో ఏఈ రాజ్ కుమార్ దుర్గం నవీన్ యాదవ్ గోవింద్ కుమార్ స్వామి,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్,ఎం సుధాకర్ రెడ్డి టి విజయ సింగ్ ఈ మహేందర్ టి శ్రీనివాస్ రెడ్డి, ఏ రవి జి కొమురయ్య , వెంకటేష్ గౌడ్ ఏ బిక్షపతి ,ఏ రాజు ,ఎండి హుస్సేన్ , పాల్గొన్నారు



## ఆచూకీ తెలియజేసిన వారికి తగిన పారితోషికం.

నాగారం సెప్టెంబర్ 15. నిజం చెపుతాంనాగారం సర్కిల్ పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బోడ పున్నమ్మ వయసు 46 సంవత్సరాలు ఆచూకీ తెలియజేసిన వారికి తగిన పారితోషికం అందజేస్తామని కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు.సెప్టెంబర్ ఒకటవ తేదీన మధ్యాహ్న సమయంలో ఇంటినుండి బయలుదేరి సూర్యాపేటకు వెళ్లి వస్తానని చెప్పి



వెళ్ళింది,ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదు ఎత్తు 5 ఫీట్స్ బక్కగా పలుచగా ఉంటది కుడి కన్ను రెప్ప కింది కి వలిపోయినట్లు ఉంటుంది.ఎవరికైనా ఎక్కడైనా కనిపిస్తే తప్పకుండా 8143262997 కి సమాచారము అందించగలరని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు

## సెప్టెంబర్ 17తెలంగాణ విమాచన దినోత్సవం కార్యక్రమం విజయ వంత చేయాలి

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగిరెడ్డి.**

నేరేడుచర్ల, 15/నిజం చెపుతాం న్యూస్:సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం, మన భారత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నేరేడుచర్ల పట్టణ స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి అవగాహన కొరకు సేవాపక్ష పట్టణ కార్యశాల కార్యక్రమం సోమవారం రోజుననేరేడుచర్ల బిజెపిపట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులను స్మరించుకోవాలని, మోడీ పుట్టినరోజు సందర్భంగా సేవా పక్ష కార్యక్రమాల గురించి మాట్లాడుతూ మున్సిపాలిటీలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 02 మధ్య ప్రజలకు ఉపయోగపడే రక్తదాన కార్యక్రమం, స్వచ్ఛభారత్ లో భాగంగా గుడి, బడి శుభ్రత కార్యక్రమం, పేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమం, మొక్కలు నాటి దీన్ దయాళ్ జీ కి నివాళు



లు అర్పించడం వంటి అంశాల మీద ఆలోచన చేయటం జరిగిందిఈ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ సేవాపక్ష టౌన్ కన్వీనర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ప్రోగ్రామ్ ఇన్చార్జి తాళ్ళ నరేందర్ రెడ్డి, కో కన్వీనర్లు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, ఉరిమిళ్ళ రామ్మూర్తి, దేవి రెడ్డి నాగిరెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ అధ్వర్యం లో కంటి వైద్య శిబిరం.

నేరేడుచర్ల, 15/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్వర్యం లో మేడవరం గ్రామ పంచాయితీ లో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం క్లబ్ ప్రస్తుత అధ్యక్షులు కీత కనకయ్యఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది,ఈ వైద్య శిబిరం లో మేడవరం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి కంటి సమస్యలు తెలియ చేయడం జరిగింది,అవసరమైన వారికి లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారి సహకారం తో,ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాది కారి సరికొప్పుల నాగేశ్వర రావు, సభ్యులు బాల వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి ,పారేపల్లి సత్యనారాయణ,కట్టా కృష్ణా రావు,అరిబండి మధు,కర్ణం




కొండయ్య రాకేష్, గిరి, బాలకృష్ణ, విజయలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ సమావేశం.

**- చైర్మన్ దొండపాటిఅప్పిరెడ్డి ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, 15/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించబడినది ఈ సమావేశంలో దీర్ఘకాలిక రుణాలు క్రాఫ్ లోను, ఎల్, టి లోన్లు,ఖరీఫ్ సీజన్ ఇచ్చుట కొరకు బడ్జెట్ ఉన్నది కావున రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ అప్పి రెడ్డి సమావేశంలో తెలిపారు మరో పది రోజుల్లో ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నందున రైతులందరూ క్రాఫ్ లోన్లు,ఎల్టి లోన్లు తీసుకోగలరు సహకార పరపతి సంఘంలో యూరియా సప్లై వచ్చినంత వరకు రైతులకు అందించడం జరుగుతుంది నేరేడుచర్ల సహకార సంఘంలో యూరియూ అలాట్మెంట్ చేయాలి ని అధికారులు స్పందించి యూరియాను సహకార సంఘానికి వచ్చేలా చూడాలని ప్రభుత్వ అధికారులకు కొరతామని పాలకవర్గ



సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కొప్పుల రాంరెడ్డి, డైరెక్టర్లు తాళ్ల రామకృష్ణారెడ్డి, దేవులపల్లి శంకరాచారి, తాళ్ల సురేష్ రెడ్డి, నూకల వెంకట్ రెడ్డి, చందమల్ల వెంకన్న, గోలి సైదులు, శేఖర్ రెడ్డి, సపావత్ భుక్య, సహకార సంఘం సీఈవో శ్రీనివాస్, క్లర్క్ రామచంద్రారెడ్డి, సిబ్బంది వెంకటరెడ్డి, నగేష్, వెంకట్, నరేష్, పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలి సిపిఎం డిమాండ్

హుజూర్ నగర్ సెప్టెంబర్ 15 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో సోమవారం సిపిఎం బృందం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడుతు గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇల్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే మరమ్మత్తులు చేసి అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ అన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలందరికీ పూర్తి చేసి ఇవ్వకపోవడం బాధాకరం .గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్మాణంలో కాంట్రాక్టర్లు మారిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తికాలే కంపచట్లతో శిధిలమయ్యే పరిస్థితి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసే లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదల బతుకులు మారతాయని ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని ప్రజలు అనుకున్నారు సీతారాంపురంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి ఇవ్వాలి లేకుంటే.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తాం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం



పోరాటాలు నిర్వహిస్తాం ప్రజలను అంటిపెట్టుకొని ప్రజా ల ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు సృష్టించడంతోపాటు దేశ సమైక్యతకు సమగ్రతకు భంగం వాటిల్లే పద్ధతిలో వ్యవహరిస్తుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగ సమస్యని పెంచడంతోపాటు దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు డబల్ బెడ్రూం ఇల్లు కట్టివ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు చందాల .భిక్షం బండి. గోపి షేక్. ఖాసిం ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలు భాస్కర్, సరిత, లచ్చయ్య, మహేష్, సాయి ,దుర్గమ్మ, ప్రశాంత్ ,మల్లమ్మ , మార్త, సైదులు ,కార్తీక్ ,ఏసు వెంకటేష్ ,యాదమ్మ ,సరోజన, బజార్ ,ఎల్లమ్మ ,తదితరులు పాల్గొన్నారు

## కంప్యూటర్ పరిజ్ఞానంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

**- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి.**

కోదాడ,సెప్టెంబర్15( నిజం చెపుతాం )చదువుతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానంలో రాణించే విద్యార్థులకు భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.సోమవారం కోదాడ పట్టణ మరియు గుడిబండ గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులలో ఒక్కొక్క పాఠశాలకు 20 లక్షల రూపాయలతో అత్యాధునికంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా కోదాడ పట్టణములో జడ్.పి.హెచ్ స్కూల్లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడంలో కంప్యూటర్ పరిజ్ఞానం తోడ్పాటు నందిస్తుందన్నారు.ఇందుకోసం పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్య ద్వారా దేనినైనా సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,పిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ,ఎంఈఓ సలీం షరీఫ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## రామాలయంలో నేడు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 15నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈరోజు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైష్ణవ సంప్రదాయం ప్రకారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం మంగళ నీరాజన మంత్రపుష్పం తీర్థప్రసాద వినియోగం జరిగినది. సాయంత్రం 6-00 గంటలకు దేవాలయ ఆవరణ యందు ఉట్లు కొట్టు ఉత్సవము వైభవంగా జరిగినది. అనంతరం శ్రీ స్వామి వారిని పల్లకిలో హుజూర్నగర్ పురవీధులలో ఊరేగించారు. ఇట్టి ఉత్సవ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు, అర్చకులు అధిక సంఖ్యలో



భక్తులు యాదవ సోదరులు పాల్గొన్నారు

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**- రూ.6,18,000 విలువ గల సొత్తు స్వాధీనం**

కోదాడ,సెప్టెంబర్15( నిజం చెపుతాం) వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అనంతగిరి మండల పోలీసులు అరెస్టు చేసినట్లు సోమవారం కోదాడ పట్టణంలోని రూరల్ సీఐ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన బండ్ల భాస్కర్(34) ఖానాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మల్టీపర్పస్ వర్కర్ గా పని చేయుచున్నాడు. అంతేకాక ఖాళీ సమయాల్లో మేస్త్రి పని చేస్తూ జీవనం చేస్తున్నాడు. కుటుంబీకుల అనారోగ్య సమస్యలతో ఖర్చు భారమై దానికి తోడు పిల్లల చదువు, కుటుంబం గడపటం తన ఆదాయం ఎంత మాత్రం సరిపోక గ్రామంలో తాళం వేసిన ఇళ్లను చూసి ఆ ఇళ్లల్లో దొంగతనం చేసినట్లయితే ఎంతో కొంత బంగారం డబ్బులు దొరుకుతాయని భావించాడు.ఇలా ఒంటరిగా తాళం వేసిన ఇళ్లకు వెళ్లి దొంగతనాలు చేసేవాడు. దొంగతనం చేసిన ఆభరణాలను గోల్డ్ ఫైనాన్స్ నందు తాకట్టు పెడదామని సోమవారం ఉదయం కోదాడకు వెళ్లే క్రమంలో గ్రామంలోని రామాలయం ముందు నిలబడి ఉండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులని చూసి పారిపోతుండగా అనుమానం వచ్చి విచారణ చేయగా నేరాన్ని ఒప్పుకున్నాడు.అతని వద్ద నుండి 59.21



గ్రాముల బంగారు ఆభరణాలు,180.06 వెండి ఆభరణాలు,ఒక మొబైల్ ఫోన్ ను పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.స్వాధీన పరచుకున్న సొత్తు విలువ రూ. 6,18,000 ఉంటుందని నిందితున్ని రిమాండ్ నిమిత్తం పంపనయినదని తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం ఆధ్వర్యంలో అనంతగిరి ఎస్సై ఎం నవీన్ కుమార్, సిబ్బంది ఎం రామారావు, ఏ నిరంజన్, పి ఏడుకొండలు, సిహెచ్ నరసింహారావు లు చాకచక్యంగా వ్యవహరించారు.

## విశ్వకర్మ సామాజికస్ఫూర్తి లెజెండరీ జాతీయ పురస్కార అవార్డు చేపూరి నరసింహ చారికి అందజేత

హుజూర్ నగర్ సెప్టెంబర్ 15 నిజం చెపుతాం న్యూస్ శ్రీ విరాట్ విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ వారు శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం 2025ను పురస్కరించుకొని 14/9/2025 న ఆదివారం న హుస్నాబాద్ నందు రాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాలు లో జరిగిన శ్రీ విశ్వకర్మ జాతీయ పురస్కారాల కార్యక్రమంలో హుజూర్నగర్ పట్టణానికి చెందిన చేపూరి నరసింహ చారిజర్నలిస్టు మరియు సమాజ సేవ రంగంలో కృషి చేసినందుకు కాను విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ వారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పీఠం సిద్దిపేట పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ స్వామి మరియు గిన్నిస్ బుక్ వరల్డ్ అవార్డు గ్రహీత, బతుకమ్మ తల్లి గ్రంథకర్త డాక్టర్ వంగల శాంతి కృష్ణ ఆచార్య మరియు విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్తు చైర్మన్ పోలోజు రాజకుమార్ అయోధ్య బాల రాముడి బంగారు పాదుకలు తయారు చేసినటువంటి పిట్టంపల్లి రామలింగ చార్యులుచేతుల మీదుగా శ్రీ విశ్వకర్మ స్ఫూర్తి లెజెండరీ జాతీయ గౌరవ పురస్కారం తో సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో



పొన్నగంటి శ్రీనివాస్ ఆచారిఅద్దంకి నాగరాజు ఆచార్య చెన్నుపల్లి శ్రీనివాస చారి తంగెళ్లపల్లి అరవిందస్వామి పోకూరి లక్ష్మణాచారి మాజోజు నరసింహ చారి నారాయణ దాసు జ్యోతి కొమరవెల్లి దేవస్థానం ఒగ్గు పూజారి ముక్క పెల్లి రాజమల్లు యాదవ్ వెంకట కృష్ణారెడ్డితదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల నిర్మూలనపైఅవగాహన.

**- ఎస్సై రవీందర్ నాయక్.**

నేరేడుచర్ల15/నిజం చెపుతాం న్యూస్:విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, ఇంపాక్ట్ ట్రైనర్ యాంటీ నార్కోటిక్ సోల్జర్ నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, ఇంపాక్ట్ ట్రైనర్ సరికొప్పుల నాగేశ్వరరావు లు అన్నారు. సోమవారం వారు స్థానిక పినాకిల్ స్కూల్ లో మోటివేషన్ క్లాసులు మాదక ద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికా బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. సమయం చాలా విలువైనదని రోజులో ఉండే 24 గంటలలో 7 గంటలు అమ్మ నాన్నలతో, ఆటపాటలతో గడపాలని, 8 గంటలు నిద్రపోవాలని మిగతా 9 గంటలు చదువుకు కేటాయించాలని కోరారు. మంచి నడవడిక గల విద్యార్థులుగా, బావి భారత పౌరులుగా ఉన్నత స్థానంలో ఉంటే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులచే డ్రగ్స్ రహిత



సమాజం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పినాకిల్ విద్యాసంస్థ చైర్మన్ మధార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిఎస్టి రద్దుతో అన్ని వర్గాల ప్రజలకు మేలు

**- జిఎస్టి రద్దు సందర్భంగా లియాఫీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం-**
**లియాఫీ పోరాటాల**
**- ఫలితంగానే ఇన్సూరెన్స్ పై జిఎస్టి రద్దు-**
**- లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి-**

కోదాడ, సెప్టెంబర్ 15( నిజం చెపుతాం)భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ) పోరాటాల ఫలితంగానే ఇన్సూరెన్స్ పై ప్రభుత్వం జీఎస్టీ రద్దు చేసిందని ఆ సంఘం కోదాడ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ప్రభుత్వం ఇన్సూరెన్స్ పై జిఎస్టి రద్దు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఏజెంట్లతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామ సంఘ పక్షాన ఎన్నో ఏళ్లుగా ఢిల్లీ నుంచి గల్లీ వరకు జిఎస్టి రద్దుకై రాజీలేని పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు



జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ సెక్రెటరీ కొప్పోజు సూర్యనారాయణ, బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి వట్టికూటి మల్లేష్, కోశాధికారి సొందు మియా, మేనేజర్ రమేష్ రెడ్డి, రాము, సైదులు, కన్నయ్య, శంకర్, కంబాల శ్రీనివాస్, సైదిరెడ్డి, బొడ్ల మదన్మోహన్ రావు, గురుమూర్తి, అహ్మద్ అలీ,కడారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రామిరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మాజీ జడ్పీటీసీ డా.కొప్పుల సైదిరెడ్డి

హుజూర్ నగర్ సెప్టెంబర్ 15 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా మాజీ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మ భర్త దొంతిరెడ్డి రామిరెడ్డి ఈరోజు ఉదయం అకాల మరణం చెందిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి,పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను వ రా మ ర్శిం చి న.. హు జూ ర్న గ ర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ



నాయకులు, మాజీ జడ్పీటీసీ డా. కొప్పుల సైదిరెడ్డి గారు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ,అమరవరం పిఏసిఎస్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు, సర్వారం పిఏసిఎస్ మాజీ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాముల మట్టారెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# నల్ల బ్యాడ్జిలతో నిరసన...

నేరడిగొండ సెప్టెంబర్ 15(నిజం చెపుతాం)నేరడిగొండ మండలం లో గాలా స్థానిక సాయి చైతన్య డిగ్రీ కళాశాల నేరడిగొండ యందు గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఉప్కెలా కార్తీక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజా కిరణ్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ శరత్ అధ్యాపకులు ముకుందరావు లింగన్న రవి శేఖర్ సాయికుమార్ అరవింద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు




## జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన జన్నారం మండల వాసి

జన్నారం,సెప్టెంబర్ 15,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ కుమార్ సీనియర్ జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యాడు.నిన్న నల్గొండ జిల్లాలో జరిగినటువంటి 12వ సీనియర్ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించారు.జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరుపున వచ్చే నెలలో 09 నుంచి 12వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం మైసూర్ లో జరుగబోయే పోటీలలో పాల్గొననున్నారు. తెలంగాణ యోగా అసోసియేషన్ ఇంచార్జ్ కార్యదర్శి పెద్దిరెడ్డి మరియు యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ జాల మనోహర్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నారు.సీనియర్ జాతీయ స్థాయి




పోటీలకు ఎన్నికైన దుర్గం వినోద్ కుమార్ ను మండల ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరీక్షించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం)ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి వెంటనే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి అనంతరం అధికారులతో మాట్లాడిన కలెక్టర్, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వస్త్ నారి %- % స్వశక్తి పరివార్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మహిళలకు రక్తహీనత, బిపి, థైరాయిడ్, టిబి,గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నిపుణ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరగనున్న పోషణ్ మా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు



చేయాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించి ఎనీమియా ముక్త నిర్మల్ సాధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నిజేషన్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ వందశాతం హాజరు కావాలన్నదే తమ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్తో పాటు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడ్డ కనిపించడం లేదా



నేరడిగొండ సెప్టెంబర్ 15(నిజం చెపుతాం) నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాల కు పక్కన ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు మోకాళ్ళ లోతు గుంతలు పడ్డ పట్టించుకొని అధికారులు నిత్యం కుప్టి నుండి కౌర గ్రామం వరకు 24 గంటలు స్కూల్ బస్సులతో ఆటోలతో ఇతరరత్ర వాహనాలతో రాద్దీగా ఉండే రోడ్డు నిత్యం ఒకరు గుంతలో పడ్డ వారానికి ఒక ప్రమాదం జరిగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు ముందే జ్వరల సీజన్ గుంతల్లో నీరు నిల్వ ఉ ండి పక్కన ఉన్న స్కూల్ పిల్లలకు దోమలవల్ల మలేరియా. డెంగ్యూ వ్యాధులు సోకాయ అని గ్రామ ప్రజలు అంటున్నారు ఇకనైనా నీటిని రోడ్డుపైకి రాకుండా కాల్వ తీసి గుంతలు పూడ్చి ప్రమాదలనుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు

# పెన్షన్ పెంపు పై తహసీల్దారికీ వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్, విహెచ్ పి నాయకులు

**- ఎమ్మార్పీఎస్ ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట సుభాష్ మాదిగ డిమాండ్**
**- వినతి పత్రం అందించిన విహెచ్ పీ మండల అధ్యక్షులు షకీల్**





ఇచ్చోడ సెప్టెంబర్ 15,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని తహసిల్దార్ కి వినతి పత్రం సోమవారం అందజేచున్న విహెచ్ పి, ఎమ్మార్పీఎస్ బరుకుంట సుభాష్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.4016/ నుండి రూ 6000/- పెంచుతామని, అలాగే వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 2016/-నుండి రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు. కానీ రేవంత్ రెడ్డి గ ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు. ఇది ఘోరమైన మోసం. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వికలాంగులు, వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులకు ఏ మాత్రం సరిపోవడం లేదు. దీని వల్ల వాళ్ళు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజుల పాటు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు. అంగవైకల్యం, నిస్సహాయ స్థితి, నిరాదరణ వల్ల ఇప్పటికే ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. కనీసం సరియైన తిండి తినడానికి కూడా సరిపోని పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదని అన్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం అభయ హస్తం పేరిట ఇచ్చిన హామీని నెరవేర్చాలికనుక ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వికలాంగుల పెన్షన్ రూ.6000/-అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4000/- పెంచాలని మరియు పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వలె నెలకు రూ 15000/- పింఛను ఇవ్వాలని అలాగే నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలని తహసీల్దార్ వినతి పత్రాన్ని అందించి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో విహెచ్ పీ మండల అధ్యక్షులు షెకీల్, పీరోజ్,నర్సయ్య,రమేష్, దర్శనలపోశెట్టి,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముట్టడి





**- అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి.**
**- ప్రస్తుతం పెన్షన్లను పొందుతున్న వారికి పెన్షన్ పెంచాలి.**
**-తహసీల్దార్ భోజన్నకు వినతి పత్రం అందజేసిన జిల్లా అధికార ప్రతినిధి కల్లెడ సాయి**

లోకేశ్వరం సెప్టెంబర్ 15( నిజం చెపుతాం ) ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామిని నెరవేర్చడం లేదని జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కల్లెడ సాయి,డిమాండ్ చేశారు.సోమవారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లోకేశ్వరం తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేసి తహసిల్దార్ ఎం భోజన్నకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కల్లెడ సాయి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 22 నెలలు కావస్తుందన్నారు.చాలా రోజులుగా అర్హులైన పింఛన్ దారులకు కొత్త పింఛన్ లను పెట్టుకుని వెసులుబాటు ను కల్పించాలన్నారు. ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి సీఎం అయినా రేవంత్ రెడ్డి పెన్షన్లు మంజూరు చేయడం లేదు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల వల్ల కుటుంబంపై ఆర్థిక భారాలు పడుతున్నాయని నిస్సహాయకంగా ఉన్న పెన్షనర్ల మనోభావాలు ప్రభుత్వం అర్థం చేసుకోలేని పరిస్థితిలో ఉందని అన్నారు. వికలాంగులకు రూ.6000,వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు రూ.4000 చొప్పున వెంటనే పింఛన్ లను పెంచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపిటిసి జై సాగర్ రావు,మాజీ సర్పంచ్ కపిల్, ఎమ్మార్పీఎస్ నాయకులు శంకర్,లక్ష్మణ్, భోజన్న,పోశెట్టి,భోజన్న, యూత్ సభ్యులు అజయ్, శ్యామ్,తేజ,కార్తీక్, వితంతువులు,వృద్ధులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు వైద్యం పేరిట ప్రజలను మోసం చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవు

నేరడిగొండ సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం) మోకాలి నొప్పికి నడుము చికిత్స చేసిన బాబా అరెస్టు, రిమాండ్.నాటు వైద్యం చేసే బాబాలను,మంత్ర గాళ్లను ప్రజలు విశ్వసించ వద్దుబోథ్ నందు నాటు వైద్యం చేసి బాధితురాలికి నయం చేయకపోగా, మరింత వికటించేలా చేసిన బాబా అరెస్ట్.బోథ్ పోలీస్ స్టేషన్ నందు 5 గురి పై కేసు నమోదు, బాబా అరెస్ట్ ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.నాటు వైద్యం పేరుతో ప్రజలను మోసం చేసేవారిని పోలీసు యంత్రాంగం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళకు మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న సందర్భంలో, ఇతరులు చెప్పిన మాటలు విని బోత్ మండలం కొల్లాపూర్ లోని చందర్ సింగ్ స్వామి ని సంప్రదించగా, నాటు వైద్యం చేసి బాధితురాలికి నయం చేస్తానని నమ్మబలికి, బాధితురాలికి మోకాలి నొప్పులు నయం చేయకపోగా నాటు వైద్యం పేరుతో, బాధితురాలిని ఇద్దరు మనుషుల సహాయంతో పట్టుకొని నడుము భాగంలో కాలితో తన్ని నడుము ను గాయపరిచి, నడుము భాగంలో ఉండేటువంటి ఎల్ టు2 ఎల్ ఫోర్4 ఎల్ ఫైవ్5 గాయాలు చేయగా, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బోత్ పోలీస్ స్టేషన్ నందు 5 గురి పై కేసు నమోదు చేసి బాబా చందర్ సింగ్ స్వామి ని అరెస్టు చేయడం జరిగిందని, రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ తెలిపారు. అదేవిధంగా ఈ ఘటనకు సహకరించిన పెందూరి మనోహర్, సోయం సతీష్ కుమార్ లపై, మరో ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఘటన నందు బాధితురాని వద్ద నుండి 20,000 ఆన్లైన్ ద్వారా మరియు ఒక లక్ష 50 వేల రూపాయలను చేసిన పూజలలో పూజా సామాగ్రి పేరుతో వసూలు చేసి మోసం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు నాటు వైద్యాన్ని చేసే బాబాలను, మంత్రగాళ్లను నమ్మకుండా ప్రభుత్వం ద్వారా డిగ్రీ పొందినటువంటి వైద్యులను సంప్రదించాలని సూచించారు. నాటు వైద్యం ద్వారా వారి ఇబ్బందులు వ్యాధులు నయం కాకపోగా పెరిగే అవకాశాలు ఉ న్నాయని సూచించారు. నాటు వైద్యం పేరుతో ప్రజలను మోసం చేసే వారిని జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలతో చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ ఘటనలో మహిళను ఆసుపత్రి నందు చూపించగా దాదాపు 24 లక్షల రూపాయలను ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు అన్నారు.

# ఆర్టీసీ బస్సులో మంటలు..

**- డ్రైవర్ సమయస్ఫూర్తి.. తప్పిన పెను ప్రమాదం**
**- ఇచ్చోడ మండల కేంద్రంలో ఘటన**

ఇచ్చోడ సెప్టెంబర్ 15, నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని సోమవారం ఆర్టిసి బస్సులు నుండి ఒకేసారి మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులను బస్సు నుండి పెను ప్రమాదం తప్పింది. అదిలాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వివరాల్లోకి వెళితే.. అదిలాబాద్ నుండి నిజామాబాద్ కు వెళ్తున్న క్రమంలో ఇచ్చోడ మండలంలోని బాలికల గురుకుల పాఠశాల వద్ద







బస్సులో నుండి ఒకేసారి పొగలతో, పాటు మంటలు చెరరేగాయి. ఆర్టీసీ బస్సులో దాదాపు 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. అటువైపుగా వెళ్తున్న మినరల్ వాటర్ ఆటోను ఆపి నీటితో మంటలు ఆర్పి వేయడం జరిగింది. యువకులు ప్రయత్నించిన కూడా మంటలు అదుపులోకి రాకపోవడంతో ఇచ్చోడ ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి ఊట ఊటీగా చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో బస్సులో ప్రయాణిస్తున్న సిబ్బంది ప్రయాణికులు ఒక్కసారి ఊపిరి పీల్చుకున్నారు.

# బిజెపి మండల కార్యవర్గం ఎన్నిక




ఇచ్చోడ సెప్టెంబర్ 15, నిజం చెపుతాం: ఇచ్చోడ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల బిజెపి నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం. మండల ఇన్చార్జి డాక్టర్ లక్ష్మణ్, స్థానిక అధ్యక్షులు తెహరి రమేష్, ఎన్నికల పరిశీల కులుగా వివరించారు. ఉపాధ్యక్షులు %స్త్రు% దామోదర్, సుభాష్, భూమేష్, రామారావు, వినాయక రావు, నారాయణరెడ్డి, రవి, ప్రధాన కార్యదర్శులుగా నానాజీ, శ్రీనివాస్, బాబ్జి, కార్యదర్శులుగా సంతోష్, విద్య సాగర్ రెడ్డి, తేజ వర్ధన్, శ్రీనివాస్, అజయ్, సత్య ప్రకాష్, సోషల్ మీడియా, (కొత్తూరు సుజాత, మహిళా మే ర్చి), యువ మార్చ్ భరత్, కేశవ్, గిరిజన మార్చ్, మైనార్టీ గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మన నాయకులు, గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు మాత్రమే ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి..

**-ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన ఆదివాసీ నాయక్ పోడ్ సంఘ సభ్యులు**




లోకేశ్వరం,సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండల కేంద్రంలోని నూతనంగా వచ్చిన ఎమ్మార్వో ఏ భోజన్న ను ఆదివాసీ నాయకుడు సంఘ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం అధ్యక్షులు వట్టొలి రాజేశ్వర్ మాట్లాడుతూ... మహారాష్ట్ర నుండి వలస వచ్చిన లంబాడీలు నాయక్ పోడ్ గా గుర్తింపు సర్టిఫికెట్లు పొందుతున్నారని ఆదివాసి నాయక్ పోడ్ సంఘ సభ్యుల సంతకాలు లేకుండా ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేయవద్దని ఎమ్మార్వోకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గంజాల గంగాధర్,నీలగిరి గంగాధర్, మెట్టు నరేష్ అల్లోళ్ల పెద్ద సాయిలు,చిన్న సాయిలు, గోనేటి జగదీష్, అన్నారం గంగాధర్ పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట మహాధర్నా



అదిలాబాద్ సెప్టెంబర్ 15,(నిజం చెపుతాం ) అదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలోని విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా ఇన్చార్జి సందే కార్తీక్ మాదిగ పాల్గొని ఆయన మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకువికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలని వృద్ధులు, వితంతువులు ,ఒంటరి మహిళలు, చేనేత,గీత, బీడీ కార్మికుల పెన్షన్ 4000లకు కండరాల క్షీణత కలిగిన వారికి 15000 లకు పెన్షన్ పెంచాలని, పెన్షన్ పెంచడం పట్ల సీఎంరేవంత్ రెడ్డి నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. తక్షణమే వికలాంగులు ,వృద్ధులు ,చేనేత ,గీత, బీడీ కార్మికులు ,ఒంటరి మహిళల పింఛన్ పెంచకపోతే రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు జిల్లా ఇన్చార్జి సందే కార్తీక్ మాదిగ హెచ్చరించారు ధర్నా కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మావల మండల అధ్యక్షులు రొడ్డ గంగన్న మాదిగ, గంగన్న చిన్నయ్య, పోతన్న కృష్ణపల్లి రాజేశ్వర్ జానీ అశోక్ విజయ శంకుతల, గంగన్న నాగరావు నర్సింగ్ తదితరులు ఉన్నారు.

# జగదీష్ కాలనీలో దసరా మహోత్సవాలు ప్రారంభం



భద్రాచలం సెప్టెంబర్ 15(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం జగదీష్ కాలనీ చిన్న బాలల యూత్ కమిటీ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ముహూర్త పూజ,పాలకర్ర పాతడం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు ప్రత్యేక పూజలతో నిర్వహించ బడ్డాయి.ఉత్సవాలు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 03 వరకు భక్తి శ్రద్ధలతో,కొనసాగనున్నాయి.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు,భజనలు, శోభాయాత్రలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు,కాలనీవాసులు కుటుంబ సమేతంగా హాజరై దుర్గామాత ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికత, ఐక్యత, భక్తి భావనలను పెంపొందించేలాఉంటాయని వారుపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాంబశివరావు,ప్రసాద్, రమేష్ బాబు, వెంకన్న శివరామకృష్ణ, సాయి,రాజేష్, శేషు,నిర్మల,మనీ,సాయికుమారి, శిరీష,దుర్గా నాగరత్నం, మంగతాయారు, సుమలత పద్మ, లక్ష్మి, గౌతమి,భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు చేయూత ఆర్థిక సహాయం అందజేత



పాలేరు, సెప్టెంబర్ 15 ( నిజం చెపుతాం న్యూస్ )సోమవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం లో రాజేశ్వరపురం, నేలకొండపల్లి, రాయిగూడెం, కొంగర, బోదులబండ, చెరువు మాదారం, కోనాయిగూడెం, బుద్ధారం లో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి చేయూత కార్యక్రమం కింద అనేక గ్రామాల్లో అనారోగ్య కారణాలతో మరణించిన వారికి నెలకొండపల్లి మండలం మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతుల మీదుగా పదివేల రూపాయలు చొప్పున 1,30,000/- రూపాయలు ఈరోజు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనేక మంది పొంగులేటి శీనన్న అభిమానులు, కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు షూస్,2 జతల సాక్షులు పంపిణీ



పాలేరు, సెప్టెంబర్ 15 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల పరిధిలో శంకరగిరి తండా, సదాశివపురం, అమ్మ గూడెం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో పీ ఎస్ ఆర్ ట్రస్టు వారి సహకారంతో ఒక జత షూస్, రెండు జతల సాక్షులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శంకరిగిరి ఎస్ఎంసి చైర్మన్ తేజావత్ సుశీల, కాంగ్రెస్ పార్టీ నాయకులు తేజావత్ భాస్కర్, బానోతు బాబు, గ్రామపంచాయతీ సెక్రటరీ లు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



భద్రాచలం సెప్టెంబర్ 15(నిజం చెపుతాం చెబుతాం) న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని చర్ల, దుమ్ముగూడెం,భద్రాచలం మండలానికి సంబంధించిన 42 కుటుంబాలు అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్కు అప్లై చేయగా అట్టి వారి దరఖాస్తులను స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,చే సీఎంఆర్ఎఫ్ కు పంపించగా 42 కుటుంబాలకు అక్షరాల 12,40,500రూ,,లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, చేతుల మీదుగా సంబంధితలకు అందజేయడం జరిగింది.మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన రెండు నెలల్లో చెక్కులు వచ్చినందుకు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,కి మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లంవెంకట్రావు,కిహృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమండల నాయకులు, కార్యకర్తలు,మాజీప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు వెంటనే స్పందించిన మంత్రి, గ్రామ నాయకులు



పాలేరు, సెప్టెంబర్ 15 ( నిజం చెపుతాం న్యూస్ )నేలపట్ల గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుండి పైపులు పగిలి వాటర్ వృధా అవుతున్నాయి. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగింది. ఈ విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, మరియు సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే వారు స్పందించి 24 గంటల్లో మరమ్మతులు కంప్లీట్ చేయాలని చిలకపత్తిని రామారావు కి చెప్పడం జరిగింది. తక్షణమే దగ్గర ఉండి మరమతులు చేయిస్తున్న గ్రామ నాయకులు. ఈ సందర్భంగా మంత్రి కి కృతజ్ఞతలు చెబుతున్న గ్రామ ప్రజలు, కిన్నెర శంకర్, అద్దంకి నరేష్, జాల వీరబాబు, నూకల వెంకటేశ్వర్లు, మరియు ఆపరేటర్ చిన్నబోయిన ప్రసాద్. ఈ కార్యక్రమంలో దుంపల జగన్, టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

**- అమ్మ ఫౌడర్ మల్లు నందిని**
**- నూతలపాటి వెంకటేశ్వరరావు..**



చింతకాని సెప్టెంబర్ 15,నిజం చెపుతాం మధిర నియోజకవర్గ చింతకాని మండలం అనంతసాగర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమ్మంటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుంచి 200 పైగా కుటుంబాలు నందిని విక్రమార్క చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అనంతసాగర్ గ్రామ మాజీ సర్పంచ్ నూతలపాటి మంగతాయమ్మ నాయకత్వంలో నూతలపాటి వెంకటేశ్వరరావు నాయకత్వంలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ సర్పంచ్ మంగతాయమ్మ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి కార్యక్రమాలకు ,కాంగ్రెస్ చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు చెప్పటం జరిగింది. ఇప్పటినుంచి మేమందరం కూడా పార్టీకి తోడుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళుతూ మా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ఎన్నో చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగానే ప్రజలకు అవసరమైనటువంటి అన్ని అవసరాలను తీరుస్తామని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, మాజీ నాయకులు చల్ల అచ్చయ్య, జానపాటి ఆదినారాయణ, జడ సుధాకర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు, మండల ఇన్చార్జులు, గ్రామ ఇన్చార్జులు గ్రామంలో ఉన్న కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# చిన్న వయసులోనే ఆర్థిక చేయూత- న్యాయవాది...పరిటాల



చర్ల సెప్టెంబర్ 16( నిజం చెపుతాం) విలాసాలకు పరుగులు తీసే రోజుల్లో చిన్న వయసులోనే నిరుపేద కుటుంబానికి చేయూత అందించడానికి ముందుకు వచ్చిన న్యాయవాది పరిటాల సంతోష్ పలువురు అభినందించారు యువ న్యాయవాది ప్రజాసేవ చేస్తూ నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తున్నాడు. ఆయనతోపాటు తన తోటి న్యాయవాదులను కూడా ప్రజాసేవలో పాలు పంచుకునేలా ముందుకు తీసుకెళ్తున్నారు. వివరాల్లోకి వెళ్తే తేగడ గ్రామానికి చెందిన దివ్యాంగుడు మద్ది మనోజ్ కుమార్ రెడ్డి ఆర్థిక ఇబ్బందులతో పాటు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక స్వావలంబన కలిగించాలని స్థానిక స్వచ్ఛంద సంస్థ ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ తోడ్పటుతో ఆ దివ్యాంగుడి కుటుంబానికి శాశ్వత పరిష్కారానికై కిరాణా దుకాణం మరియు వస్త్ర వ్యాపారం చేసుకునేందుకు ఆర్థిక సాయం అందించి మంచి మనసును చాటుకున్నాడు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి పి వి రమణ మాట్లాడుతూ అతి పిన్న వయసులోనే ప్రజా సేవ చేస్తున్న యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ సేవలు అభినందనీయం మని ఆయన అన్నారు. నిరుపేద కుటుంబాలకు సేవ చేయాలని దృక్పథం అతి చిన్న వయసులోనే రావడం చాలా గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. పరిటాల సంతోష్ కుమార్ చేసిన ఆర్థిక స్వావలంబన కు పలువురు అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో తేగడ గ్రామపంచాయతీ కార్యదర్శి హర్షిని. దినసరపు కృష్ణారెడ్డి. మాజీ సర్పంచ్ అలవాల పార్వతి పాకలపాటి సత్యనారాయణ రాజు మద్ది లక్ష్మీనరసింహారెడ్డి పొన్నపు సంతోష్ బోర పెద్దిరెడ్డి లిఖిత ఐశ్వర్య మహిళా శక్తి సభ్యులు గ్రామస్తులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షత్రియ సేవా సంఘం బుద్దాం ఆధ్వర్యంలో ఆర్థిక సర్వసభ్య సమావేశం




భద్రాచలం సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:క్షత్రియ సేవా సంఘం బుద్దాం వార్షిక సర్వసభ్య సమావేశం భద్రాచలం పట్టణం లోని శ్రీ రామ భద్రహహలయం లో జరిగింది. ఈ సమావేశం క్షత్రియ సేవ సంఘం బుద్ధంహహఅధ్యక్ష కార్యదర్శులు మంతెన సత్యనారాయణ రాజు, కోనాధ రాజు సోమరాజు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అడ్వైజరీ కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి కాశీ విశ్వనాథరాజు ప్రొఫెసర్ జివిఎస్ఎన్ రాజుహహపాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూహహ19వ సంవత్సరంలో స్థాపింపబడిన క్షత్రియ సేవా సంఘం బుద్ధం ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా శ్రీశైలం భద్రాచలం వారణాసి షిర్డీ క్షేత్రంలో అనేక సత్రం నిర్మించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే కలియుగ దైవం అయినటువంటి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుపతిలో కూడా సత్రం దాతల సహకారంతో సత్రం నిర్మించబోతున్నట్లు తెలిపారు. క్షత్రియ సేవా సంఘం బుద్ధం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలోహహమరిన్నిహహసేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్రం నుంచి అధిక మొత్తంలో క్షత్రియుల హాజరయ్యారు.

# భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాల పంట




భద్రాచలం సెప్టెంబర్ 15(నిజం చెప్పుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు, 5 బంగారు పతకాలు,3 సిల్వర్ పతకాలు,1,కాంస్య పతకం సాధించినట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. మాస్టర్ టు కేటగిరిలో, 66 కేజీల విభాగంలో పి రామకృష్ణకు బంగారు పతకం,మాస్టర్ 2 కేటగిరిలో ,74 కేజీల విభాగంలో మహంతి వెంకట కృష్ణాజికి బంగారు పతకం మాస్టర్ 4 క్యాటగిరిలో,83 కేజీల విభాగంలో డివి శంకర్రావు కి బంగారు పతకం, మహిళల విభాగంలో జూనియర్ కేటగిరీలో, 69 కేజీలు విభాగంలో మామిడి భూమిక కు బంగారు పతకం,మాస్టర్ 1 క్యాటగిరి లో 74 కేసు భాగంలో,కోమండ్ల వేణు కి సిల్వర్ పతకం,మాస్టర్ 1 కేటగిరిలో 83 కేజీల విభాగంలో డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కి సిల్వర్ పతకం,మాస్టర్ 2 విభాగంలో, 105 కేజీల కేటగిరిలో భోగాల వీరారెడ్డి కి సిల్వర్ పతకం మరియు సీనియర్ కేటగిరీలో 105 కేజీల విభాగంలో రాజశేఖర్ రెడ్డి కి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపు పొందిన క్రీడాకారులు మాట్లాడుతూ, సిటీస్టల్ జిమ్ కోచ్ రామిరెడ్డి కటోర శిక్షణ వలనే ఈ విజయం సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వి మల్లేష్ భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు మరియు పట్టణ ప్రముఖులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు,సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు వీరినిఅభినందించడం జరిగింది.

# పీఎస్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు షూ,సాక్సుల పంపిణీ

**- నేలకొండపల్లి,చెరువు మాదారం గ్రామాల్లో పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి**



పాలేరు, సెప్టెంబర్ 15 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలం లో రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటించారు. నేలకొండపల్లి, చెరువుమాదారం గ్రామాల్లో స్కూల్ విద్యార్థులకు షూ,రెండు జతల సాక్సులను పంపిణీ చేశారు. అనంతరం నేలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎస్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎస్సార్ ట్రస్టు ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక మంచి కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించడం తో పాటు పీఎస్సార్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని దయాకర్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, నాయకులు కొర్లకుంట నాగేశ్వరరావు,ఆరెకట్ల గురవయ్య,బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, నంబూరి రామారావు, బచ్చలకూరి నాగరాజు, మీసా నాగేశ్వరరావు, కట్టెకోల నాగార్జున,.మైసా శంకర్, జెర్రిపోతుల సత్యనారాయణ, పీ.రవి, తేజావత్ కోటేశ్వరరావు, రాయపూడి నవీన్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, లక్కమ్ ఏడుకొండలు, వేగినాటి లక్ష్మీనరసయ్య, మోర మల్లయ్య, అనంతు సత్యనారాయణ,.వాకా శ్రీనాద్, సూరేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



# కాంతార చాప్టర్1లో దిల్జీత్ గీతం

**డైరెక్టర్-, హీరో రిషబ్‌శెట్టి 'కాంతార చాప్టర్ 1' మ్యూజిక్ ఆల్బమ్ కోసం యాక్టర్, సింగర్ దిల్జీత్ దోసాంజ్ చేతులు కలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ దిల్జీత్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్టర్‌ను షేర్ చేశారు. "బిగ్ బ్రదర్ రిషబ్ శెట్టి మాస్టర్ పీస్ కాంతారను రూపొందించినందుకు సెల్యూట్. ఈ సినిమాతో నాకు వ్యక్తిగత అనుబంధం ఉంది. వరాహ రూపం పాట థియేటర్లలో చూసినప్పుడు ఆనందంతో ఏడ్చాను.అజనీష్ లోక్‌నాథ్‌కు కృతజ్ఞతలు. ఒక రోజులోనే తన నుంచి చాలా నేర్చుకున్నాను" అని పేర్కొన్నారు. రిషబ్‌శెట్టి, దిల్జీత్ దోసాంజ్ కొలాబరేషన్.. 'కాంతారా చాప్టర్1'పై అంచనాలు మరింతగా పెంచింది. హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రానికి అర్వింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఈ సినిమా కన్నడ, తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో అక్టోబర్ 2న రిలీజ్ కానుంది.**



# సోషల్ మీడియాకు అనుష్క దూరం

డిజిటల్ యుగంలో ఎంతో మందిని సామాన్యులను సెలబ్రిటీ లుగా మార్చింది సోషల్ మీడియా. అదే సమయంలో సెలబ్రిటీలను కూడా ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తోంది. అందుకే మానసిక ప్రశాంతత కోసం సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటున్నారు కొందరు సెలబ్రిటీలు. దాదాపు 6 నెలలపాటు సోషల్ మీడియాకు దూరంగా ఉన్న మలయాళ నటి నజ్రియా ఇటీవల ఓనమ్ సందర్భంగా మళ్లీ పోస్ట్ పెట్టింది. టీవీ యాంకర్ రష్మి గౌతమ్ కూడా నెల రోజుల పాటు సోషల్ మీడియాను దూరంగా పెట్టింది.తాజాగా సీనియర్ హీరోయిన్ అనుష్క శెట్టి కూడా సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటిం చింది. తాను నటించిన 'ఘాటి' మూవీ రిలీజ్ అయిన కొన్ని రోజులకే స్వీటీ ఈ నిర్ణయం తీసుకోవటం చర్చనీయాం శమైంది. ఈ సినిమా విడుదల సమయంలో ప్రమోష న్స్‌లో పాల్గొనని అనుష్క లుక్స్‌పై తీవ్రమైన ట్రోల్స్ వచ్చాయి. సన్నగా కనిపించడానికి గ్రాఫిక్స్ వాడారంటూ విమర్శలు వచ్చాయి. అయితే, అనుష్క ఇప్పుడు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసు కోవటం చర్చనీయాంశమైంది. మరి అనుష్క కమ్‌బ్యాక్ ఎప్పుడు ఇస్తుందో చూడాలి.

# బ్యూటీ గొప్ప చిత్రంగా నిలుస్తుంది

అంకిత్ కొయ్య, నీలఖి హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'బ్యూటీ'. జీ స్టూడియోస్, మారుతీ టీమ్ ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ పతాకాలపై రూపొందిన ఈ సినిమాకు విజయ్‌పాల్‌రెడ్డి అడిదల, ఉమేశ్ కుమార్ భన్సల్ నిర్మాతలు. జేఎస్‌ఎస్ వర్ధన్ ఈ చిత్రానికి మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వర్తించగా.. కథ, స్క్రీన్‌ప్లేను ఆర్‌వీ సుబ్రహ్మణ్యం అందించారు. ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా ఆదివారం టీమ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది.ఈ కార్యక్రమానికి స్టార్ డైరెక్టర్ మారుతి, నిర్మాత ఎస్‌కేఎన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. "బ్యూటీ' చాలా గొప్ప సినిమా. తల్లిదండ్రులందరూ చూడాల్సిన సినిమా. ఆడపిల్లల గురించి పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలతో, యథార్థ సంఘటనలతో 'బ్యూటీ' కథను రాశారు" అని తెలిపారు. 'మామూలు టికెట్ రేట్లతో సినిమాలు వస్తే జనాలు థియేటర్లకు వస్తున్నారని సినీ పెద్దలు గుర్తించాలి' అని ఎస్‌కేఎన్ అన్నారు. హీరో అంకిత్ కొయ్య మాట్లాడుతూ.. "మారుతీనగర్ సుబ్రహ్మణ్యం' థియేటర్ విజిట్‌కు వెళ్తే.. మంచి చిత్రాలు చేస్తున్నావ్ అంటూ ఓ పెద్దాయన అన్న మాటలు నాలో ఎంతో స్ఫూర్తి నింపాయి. మంచి పాత్రలు, మంచి చిత్రాలు చేసుకుంటూ వెళ్తే.. ప్రేక్షకులు మనల్ని హీరోను చేస్తారని అర్థమైంది.బ్యూటీ' చిత్రం ఏ ఒక్కరినీ నిరాశ పర్చదు. చూడండి.. నచ్చకపోతే సున్నా రేటింగ్ ఇవ్వండి.. నచ్చితే ప్రమోట్ చేయండి" అని చెప్పారు. హీరోయిన్ నీలఖి మాట్లాడుతూ.. "మేం తెలుగు వాళ్లమే. కానీ ఒడిస్సాలో సెటిల్ అయ్యాం. తెలుగు కల్చర్ నాకు కొత్తేమీ కాదు. నాకు 'బ్యూటీ' మొదటి చిత్రం. ఇందులో నేను అలేఖ్య పాత్రను పోషించాను" అని తెలిపింది. 'బ్యూటీ' ప్రతి ఒక్కరినీ సీటులో కూర్చోబెడుతుంది' అని డైరెక్టర్ జేఎస్‌ఎస్ వర్ధన్ అన్నారు.



# నాలోని సహజ నటిని పరిచయం చేసిన చిత్రం లక్ష్మణ రేఖ

గోపాలకృష్ణ దర్శకత్వంలో మురళీమోహన్, జయసుధ జంటగా నటించిన 'లక్ష్మణ రేఖ' చిత్రం విడుదలై 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా గోల్డెన్ జూబ్లీ వేడుక నిర్వహించారు. చిత్ర దర్శకుడు గోపాలకృష్ణ, మురళీమోహన్, జయసుధలతోపాటు ఈ చిత్రానికి కో డైరెక్టర్‌గా పనిచేసిన రాజేంద్రప్రసాద్ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరంతా 50 ఏళ్లు వెనక్కి వెళ్లి, అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. క్రమశిక్షణ, అంకితభావాలను లక్ష్మణరేఖలుగా మలచుకుని ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారుజయసుధ వయాట్లాడుతూ.. తనలోని సహజ నటిని ప్రేక్షకులకు పరిచయం చేసిన చిత్రం 'లక్ష్మణ రేఖ' అని నటి జయసుధ అన్నారు. తాను హీరోయిన్‌గా పరిచయమైన ఈ చిత్రానికి తన జీవితంలో ప్రత్యేక స్థానం ఉంటుందని ఆమె చెప్పారు. ఎంత మంది వారించినా తనను హీరోయిన్‌గా పరిచయం చేసిన దర్శకుడు గోపాలకృష్ణ అని.. ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.





# ఇది ఎప్పటికీ మిగిలిపోయే జ్ఞాపకం

పవన్‌కళ్యాణ్ రాజకీయాల్లో బిజీ కాకముందు ఒప్పుకున్న సినిమాలన్నీ ఒక్కొటొక్కటీ పూర్తి చేస్తున్నారు. దీంతో ఆయన ప్రస్తుతం రాజకీయ కార్యక్రమాల కన్నా సినిమా సెట్లలోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలే 'ఓజీ' సినిమా షూటింగ్ పూర్తిచేశారు పవర్ స్టార్. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకొంటున్న ఈ సినిమా ఇదే నెల 25వ తేదీన విడుదల కానుంది. ఇక పవన్ చేతిలో మిగిలిన మరో సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వంలో మైత్రీమూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది.ఈ చిత్రంలో శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా రాశీఖన్నా పవన్ కళ్యాణ్‌తో దిగిన సెల్ఫీని తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆసక్తికరమైన అప్‌డేట్ కూడా ఇచ్చిందీ బ్యూటీ. "ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకు సంబంధించి పవన్‌కళ్యాణ్ గారి షూటింగ్ పూర్తయింది. ఈ సినిమాలో ఆయనతో కలిసి పనిచేయడం ఒక అద్భుతం. ఇది ఎప్పటికీ ఒక జ్ఞాపకంలా మిగిలిపోతుంది" అని రాసుకొచ్చింది. దీంతో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో పవన్ కళ్యాణ్‌కు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయిందని తెలుస్తోంది. ఇక పవన్‌కళ్యాణ్ లేని సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉంది.



# చూస్తే అలా అనిపించడు, కానీ..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ స్పీడ్‌లో ఉన్నా రు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడు నాలుగు సినిమాలను ఒకేసారి లైన్లో పెట్టి వరుసగా షూటింగ్స్ చేస్తున్నాడు. అందు లో 'రాజాసాబ్' ఒకటి. నిజానికి ఈ సినిమా ప్రభాస్ కెరీర్‌లో చాలా ప్రత్యేకం. ఎందుకంటే ప్రభాస్ తన కెరీర్‌లో ఫస్ట్‌టైమ్ హారర్ అండ్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా చేస్తున్నారు. అందుకే ఈ సినిమా కోసం ప్రభాస్ ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్స్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకొని డిసెంబర్ 5న విడుదలకు సిద్ధమవుతోం ది. ఈ సినిమాను దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్నారు. పీపుల్ మీడి యా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవికపాటు నిధిఅగర్వాల్, రద్దీకుమార్ కూడా హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా రానుందనే వార్తలు వినిపిస్తున్నాయి.కానీ, మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉంటే 'రాజాసాబ్' గురించి, ప్రభాస్ గురించి ఇంటరెస్టింగ్ విషయాలు చెప్పుకొచ్చింది మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్.